



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 272 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 20 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# జూన్ 21న ఘనంగా అంతర్జాతీయ యోగా డే

## రెండు గిన్నీస్ బుక్ రికార్డులు , మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగాంధ్ర

- విశాఖ వేదికగా ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ ఏర్పాట్లు
- ప్రధాని మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు
- రౌడీయిజం , హింస ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు
- కొట్టండి, చంపండి, వార్ డిక్లేర్ అంటూ చేసే హింసా నినాదాల్ని సమాజం అంగీకరించదు
- సినిమాలో డైలాగ్ చెబితే తప్పులేదంటున్న వాళ్లు సినిమాల్లో చంపినట్టు నిజజీవితంలోనూ చంపేస్తారా
- గోదావరి జలాలను రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి వాడుకుందాం
- సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు
- రెండు తెలుగు రాష్ట్రాలూ నెంబర్ వన్ గా ఉండాలన్నదే నా లక్ష్యం

**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్**

విశాఖ వేదికగా ఈ నెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రెండు గిన్నీస్ రికార్డులు, మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగా డే కార్యక్రమాన్ని తలపెట్టామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని ప్రపంచం గుర్తించుకునేలా నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో యోగా డే కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియచేశారు. 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిముషాల పాటు సూర్య నమస్కారాలు చేస్తారని తెలిపారు. ఎక్కువ మంది ఒకే చోట చేయడం తో పాటు ఎక్కువ మంది ఒకే సారి సూర్య నమస్కారాలు చేసి రెండు గిన్నీస్ రికార్డులను సాధించడమే లక్ష్యం గా కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖ లోని రామకృష్ణా బీచ్ నుంచి భోగాపురం వరకూ 26 కిలోమీటర్ల మేర విస్తృత ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. . ఆర్కే బీచ్ వేదికగా మొత్తం 3.19 లక్షల మంది ఒకే చోటు నుంచి యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. యోగా డే రోజున విశాఖ సహా రాష్ట్రంలోనూ, దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా 8 లక్షల ప్రాంతాల్లో ఒకేసారి ప్రజలు పాల్గొంటారని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ - మిగతా3లో



## ఏడాదిలో సాధించిన విజయాలు..

- డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక
- ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు
- 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది
- రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశాం

# జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు

- ప్రజలను ఇబ్బంది పెడతారా..
- గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా: సీఎం చంద్రబాబు
- తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు..
- చట్టం తన పని తాను చేసుకుపోతుందని
- ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం
- కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది



**విశ్వం వాయిస్ ప్రతినిధి అమరావతి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. గురువారం ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు సీఎం చంద్రబాబు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు - మిగతా3లో



## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ

- కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం
- నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది.



## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజీ' మాత్రమే.. 'హక్కు' కాదు

- ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ వీసాను రద్దు చేసే అవకాశం
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.
- స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు అనర్హులవుతారు

## దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా?



- వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉంది
- ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబసభ్యుల మీదు ప్రమాణం చేసి నిజం చెప్పాలి
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.
- "కేసీఆర్, జగన్ ఆనాడు నీచ రాజకీయాలు చేశారు.

## ఏడాదికే తీవ్ర వ్యతిరేకత.. చంద్రబాబులో భయాందోళన

- నా పర్యటనలకు తీవ్ర ఆంక్షలు ఎందుకు
- కుప్పంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేసి దాడి
- రైతులకు సాయం ఏదీ
- పుష్ప సినిమా డైలాగ్‌లకు కేసులు పెడితే ఎలా?
- సాక్షి కార్యాలయాలపై దాడులు ఎందుకు
- మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్



**విశ్వం వాయిస్ ప్రతినిధి అమరావతి**

చంద్రబాబు ఏడాది పాలనపై ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది. అందుకే ఆయనకు భయం చుట్టుకొని తమ అసహనాన్ని ప్రదర్శిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై గురువారం తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతూ - మిగతా3లో



## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు
- మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు
- మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం.

# జూన్ 21న ఘనంగా అంతర్జాతీయ యోగా డే

-మొదటిపేజీ తరువాయి

యోగా డే లో పాల్గొనేందుకు 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటారని అనుకున్నాం. అంచనాలకు మించి 2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మే 21 తేదీ నుంచి జూన్ 21 వరకూ నెల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాం. పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలతో పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ 15 వేల పైచిలుకు యోగా పోటీలు నిర్వహించాం . ఈ కార్యక్రమం నిర్వహణకు 5451 మంది మాస్టర్ ట్రైనర్లు వచ్చారు. నెల రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు యోగా కార్యక్రమాలకు సంబంధించి 1,05,58,299 మందికి సర్టిఫికేట్లు కూడా జారీ అయ్యాయి. యోగాలో పాల్గొనే వారందరికీ ఆధార్ తో అనుసంధానించి ప్రతీ ఒక్కరికి క్యూ ఆర్ కోడ్ జారీ చేశాం. యోగా చేసేందుకు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. యోగా కార్యక్రమం ప్రణాళికా ప్రకారం నిర్వహించేందుకు ఒక్కో కంపార్ట్ మెంట్ కు వెయ్యి మంది చొప్పున ఉండేలా 326 కంపార్ట్ మెంట్ లు సిద్ధం చేశాం. యోగా డే లో పాల్గొనే వారందరికీ 3.32 లక్షల టీ షర్టు లు , 5 లక్షల యోగా మ్యాట్ లు సిద్ధం చేశాం. అలాగే ఉదయం పూట కార్యక్రమం జరుగుతున్న రీత్యా టాయిలెట్ల కు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరిగాయి. యోగా ఫర్ ఒన్ ఎర్త్ ఒన్ హెల్త్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 9 తరగతి నుంచి విద్యార్థులకు యోగా సిలబస్ చేర్చేలా కార్యాచరణ చేస్తాం. పాఠశాలల్లో వారానికి ఒకటీ రెండు సార్లు యోగా తరగతులు ఉండేలా ఆలోచన చేస్తున్నాం. యోగా డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటుపైనా ఆలోచన చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21 తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగా డే కార్యక్రమం జరుగుతుందని సీఎం వివరించారు.

రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ యాత్రలు

సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా –జగన్ కు ఇదేం మానసికస్థితి

రప్పా రప్పా నరకటం అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతున్న జగన్.. సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ కు ఇలాంటి మానసిక స్థితి ఏమిటని అన్నారు. " రాష్ట్రంలో రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు చేస్తున్నారు. పోలీసులు ఇచ్చిన పర్యటన అనుమతులన్నీ జగన్ ఉల్లంఘించారు. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు. తొక్కిసలాట జరిగింది. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు. కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు. దేశంలోని ఏ రాజకీయనాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటాం. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది?. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే వదిలిపెట్టను. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శ చేస్తారా? కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. విగ్రహాలు పెట్టి రౌడీలు, గంజాయి స్మగ్లర్ల ను హీరోలుగా మారుస్తున్నారు. రౌడీయిజం చేయాలని అందరికీ మార్గ దర్శనం చేస్తున్నారు. ఇలాంటి వాళు రోడ్డు పైకి వస్తే భయంకర పరిస్థితులు వస్తాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ నేతల వాహనం ఢీకొని వ్యక్తి చనిపోతే పట్టించుకోరా.?" అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, భవిష్యత్ ను తీర్చిదిద్దే నాయకుడి గురించి ప్రజలు ఆలోచించాలని సీఎం స్పష్టం చేశారు.

**సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు**

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై సమాధానం ఇచ్చిన ముఖ్యమంత్రి సముద్రంలో కలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ " గోదావరి లో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుతున్నాయి. పోలవరం తప్ప మిగతావి అనుమతి రాని ప్రాజెక్టులే. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. గోదావరి ప్రవాహంలో చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్ కు తరలిస్తున్నాం. గతంలో కృష్ణా బ్యారేజ్ పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు. గవర్నర్ వద్ద కూర్చొని గతంలో సమస్య పరిష్కరించుకున్నాం. కృష్ణా లో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభం లేదు. ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దాం. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంతవరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి" ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఏడాదికే తీవ్ర వ్యతిరేకత.. చంద్రబాబులో భయాందోళన

-మొదటిపేజీ తరువాయి

వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని మండిపడ్డారు. గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పారప్పా నరుకుతాం.. అని పుష్ప సినిమా డైలాగులు, పుష్పా సీన్లు, తగ్గేదేలే పుష్పా అని మేనరిజం ప్రదర్శించినా కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, పాలనా వైఫల్యాలు, మోసాలు, అబద్ధాల మధ్య పాలన కొనసాగిస్తున్నారు. సంవత్సరం తిరిగే నాటికల్లా ఒక ప్రభుత్వం ఇంత తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో చోటు చేసుకోవడం అన్నది బహుశా దేశ చరిత్రలోనే తక్కువ, అరుదైన పరిస్థితులేమో. అంత తీవ్రమైన వ్యతిరేకత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మీద కనిపించిన పరిస్థితులు. ఇలాంటి నేపథ్యంలో చంద్రబాబు నాయుడు తాను చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్, చంద్రబాబు నాయుడు గారి ప్రతి మాటలోనూ అసహనం కనిపిస్తోంది. అందుకే నియంతగా తాను మారి, అణిచివేత అన్న పదానికి నిజంగా ఒక నిర్వచనంగా చంద్రబాబు నాయుడు తయారయ్యారు. సత్తెనపల్లి పల్నాడు ఏరియాలో నా పర్యటన నిజంగా ఒక కర్ఫ్యూ పరిస్థితుల మధ్య జరిగింది. ఆశ్చర్యం కలిగించే విషయం. అసలు ప్రజలను, లేదా మా పార్టీ కార్యకర్తల్ని పరామర్శించడం అన్నది ఒక ప్రతిపక్ష నాయకుడు చేస్తే తప్పా అని అడుగుతున్నా? చంద్రబాబును సూటిగా ఈ ప్రశ్న అడుగుతున్నా. ఎందుకు ఇన్నిన్ని ఆంక్షలు పెట్టాలి? ఎందుకు పోలీసుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టి ప్రోగ్రామ్ కు ఎవరూ రాకూడదు అని ఆదేశాలు జారీ చేసి, ఎందుకు వచ్చిన వాళ్లందరినీ ఎక్కడికక్కడ కట్టడి చేసే కార్యక్రమం ఎందుకు చేయాల్సి వచ్చింది? ప్రతిపక్ష నాయకుడు ప్రజల్ని కలవడానికి వెళ్లినప్పుడు గానీ, లేదా పార్టీ నాయకుల్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడుగానీ ఎందుకు ఇటువంటి ఆంక్షలు విధించాలి అని అడుగుతున్నా. మొన్న పొగాకు రైతులకు సంబంధించి పొదిలి వెళ్తే అక్కడ కూడా నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయం.. పొగాకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. అలాంటి నేపథ్యంలో ఇద్దరు ఆత్మహత్యలు జరిగాయి. పర్చూరు, కొండెపిలో. ఇలాంటి పరిస్థితుల మధ్య అక్కడ జరుగుతున్న పరిస్థితుల మధ్య రైతులకు సంఘీభావంగా ప్రతిపక్ష నాయకుడు అక్కడికి వెళ్తే ఆ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటే.. దాదాపుగా 40 వేల పైచిలుకు ఆ కార్యక్రమంలో పాల్గొంటూ ఆ ప్రోగ్రామ్ జరుగుతున్నప్పుడు... 40 మందే.. ఎంచినా కూడా అంతకన్నా ఎక్కువ మంది కూడా కనపడరు. 40 మందితో నువ్వు.. 40 వేల మందితో జరిగే ప్రోగ్రామ్ మీద రాళ్లు వేయాలని ప్రయత్నం చేస్తావు. ఆశ్చర్యం కలిగించే విషయం అది. ఏం జరుగుతోంది? రైతుల సమస్యలు హైలెట్ కాకూడదా? రైతుల తరపున ఎవరూ మాట్లాడకూడదా? రైతులకు సంఘీభావంగా ఎవరూ వెళ్లకూడదా? రైతుల సమస్యలనేవి ఎవరూ పట్టించుకోకూడదా? 40 వేల మంది, ప్రజలు రైతులతో జరిగే కార్యక్రమాన్ని నువ్వు 40 మంది చేత నువ్వు డిస్టర్బ్ చేయాలని ప్రయత్నం చేస్తావ్. ఇంకా రైతులు,



ప్రజలు సంయమనం పాటించారు కాబట్టే 40 వేల మంది 40 మంది మీద పడలేదు. ఒకవేళ పడి ఉంటే పరిస్థితులు ఏ మాదిరిగా ఉండేదో నేను చెప్పాల్సిన పని లేదు. ఎవరైనా ఊహించుకోగలరు. 40 మంది చేత గొడవ నువ్వు చేయిస్తావు. ఉల్టా రైతుల మీద నువ్వే కేసులు పెడతావు. నేను అడుగుతున్నా చంద్రబాబును. ఎందుకు ఇంత భయపడుతున్నావు. ఎందుకింత అసహనం.

ప్రజల సమస్యల పట్ల ఎవరైనా కూడా గొంతు విప్పితే చాలు.. చంద్రబాబు నాయుడు నోట్లో నుంచి వచ్చే మాటలు ఏ స్థాయిలో ఉన్నాయంటే.. భూ స్థాపితం చేస్తాడంట. ఆశ్చర్యం కలిగించే మాటలు. 76 ఏళ్ల వయసులో ఉన్న ఆయన.. ఒక ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని ఉన్న వ్యక్తి ఒక టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిని భూస్థాపితం చేస్తాడంట. ప్రతిపక్ష నాయకుడి పేరు ఎత్తి భూస్థాపితం చేస్తాడంట. ఆ ఎల్లో మీడియాకు సంబంధించిన ఓనర్ అడుగుతాడు.. ఎప్పుడు భూస్థాపితం చేస్తావని, ఈయన అదిగో మొదలు పెట్టేశాను, చేస్తున్నాను, త్వరలో చేసేస్తాను అంటాడు. ఆశ్చర్యం.. 76 ఏళ్ల ముసలాయన ఈయన. ఈ వయసులో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన ఏమిటి, ఈ బెదిరింపులేమిటి? వాడ్ని తొక్కుతా, వీడ్ని తొక్కుతా అన్న మాటలేమిటి? నిజంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి జరిగిన పరిస్థితికి గానీ, ఈ లిక్కర్ కేసులో జరుగుతున్న దర్యాప్తు ప్రక్రియ గానీ ఇవన్నీ కూడా చూస్తే సామాన్యుడు ఎవడూ బతకలేడు. ఎవడెన్స్ అనేవి నువ్వు క్రియేట్ చేస్తున్నావు, మాన్యుఫాక్చర్ చేస్తున్నావు. ఈ మాదిరిగా తప్పుడు సంప్రదాయానికి నువ్వు నాంది పలికితే రేపొద్దున వ్యవస్థ బతుకుతుందా? నక్సలిజం అనేది ఇట్లాంటి దాంట్లో నుంచే పుడతాది. సామాన్యుడి మీద ఇట్లాంటివి ఎవడైనా ప్రదర్శిస్తేనే నక్సలిజం అనేది పుడుతుంది. కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొట్టినా దిక్కులేకుండా పోయింది. సాక్షి కార్యాలయాలపై టీడీపీ నేతలు పక్కా ప్రణాళికతో దాడులు చేశారని ధ్వజమెత్తారు.

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?: వైఎస్ జగన్**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ అంశంతో తనకేంటి సంబంధమన్నారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తన ఫోన్‌ను దగ్గరి వాళ్ల ట్యాపింగ్ చేశారని షర్మిల చేసిన వ్యాఖ్యలపై.. మీడియా అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ స్పందించారు. పక్క? రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధమేంటన్నారు వైఎస్ జగన్. 'ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు?, కేసీఆర్ ప్రభుత్వం.. షర్మిలమ్మ ఫోన్ ట్యాప్ చేసిందా?, అప్పట్లో ఆమె తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పెట్టింది కాబట్టి చేశారేమో.. చేశారో, లేదో నాకేం తెలుస్తుంది. ఆ ఫోన్ ట్యాపింగ్‌కు నాకు ఏం సంబంధం?' అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. గురువారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. రాష్ట్రంలో దిగజారిన లాండ్ ఆర్డర్, పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. దీనిలో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకుల సమాధానమిచ్చారు వైఎస్ జగన్.

**నేను పరామర్శకు వెళ్లడం తప్పా?**

పల్నాడు జిల్లాలో నిన్నటి నా పర్యటన. మా పార్టీకి చెందని ఉప సర్పంచ్ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటే, నేను పరామర్శకు వెళ్లాను. దానిపై నాగమల్లేశ్వరరావు కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చినా, కేసు నమోదు చేయలేదు. నేను వారిని పరామర్శించడం కోసం వెళ్లడం తప్పా? వారు మా పార్టీ నాయకులు. నేను అక్కడికి పోకుండా కర్ఫ్యూ పరిస్థితి తీసుకురావడం తప్పు కాదా? నేను వెళ్లిన ఇంటి యజమానిపై కేసు పెట్టడం తప్పు కాదా? ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం. ఇంతకన్నా ఘోరం మరొకటి ఉండదు.

ఎవరు ఆ సమస్య సృష్టిస్తున్నారు?

నా పర్యటనలో శాంతి భద్రతల సమస్య ఎవరు సృష్టిస్తున్నారు. రైతుల దగ్గరకు పోయాను. పరామర్శించాను. అందులో తప్పేమిటి?

నన్ను అడ్డుకోవాలని చూడడం ఎందుకు? ఎందరు రావాలో చెప్పడానికి నువ్వు ఎవరు? నన్ను చూడడానికి ప్రజలు రాకుండా అడ్డుకోవడం ఎందుకు? వారికి భోజనం పెడుతున్నావా?

నా అభిమానులు. నా పార్టీ కార్యకర్తలు వస్తే, నీకేం బాధ? నేను సమస్యలపై పోరాటం మొదలు పెట్టేవరకు ఆయన స్పందించడం లేదు. రైతుల దగ్గరకు నేను వెళ్తేనే కదా, ఆయన స్పందించలేదు. నేను రైతులను పరామర్శిస్తే, మీకేం బాధ?

అసలు నీవు సమస్యలు పరిష్కరిస్తే, నేను వెళ్లాల్సిన అవసరం ఏముంది?

ఆ అబ్బాయి టీడీపీ సభ్యుడు

నిన్నటి పోస్టర్ల ప్రస్తావన. అది పుష్ప సినిమా డైలాగ్. అది పెట్టినా తప్పేనా? ఆ ఫ్లెక్సీ పెట్టిన యువకుడు టీడీపీ సభ్యుడు. ఆయనకు సభ్యత్వం కూడా ఉంది. అంటే, టీడీపీకి చెందిన వ్యక్తి, యువకుడికి కూడా చంద్రబాబుపై కోపం వచ్చింది. అందుకే రప్పా రప్పా కోస్తాను అన్నాడు. ఏ పథకాలు లేవు. అంతా మోసం. అందుకే టీడీపీ వారిపై ఆక్రోశం చూపుతూ ఫోటోలు, ఫ్లెక్సీల ప్రదర్శన. టీడీపీ కార్యకర్త, సభ్యుడు.. మన కార్యక్రమంలో పాల్గొని, టీడీపీ వారినే రప్పా, రప్పా నరుకుతా అన్నాడు' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ఏడాదిలో సాధించిన విజయాలు..



**అమరావతి:** ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు. ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరమై శాంతిభద్రతలు క్షీణించి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకొని, మహిళలకు రక్షణ కరువై.. రాజధాని నిర్మాణం ఆగిపోయిన సమయంలో ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశామని, అందరి సమష్టి సహకారంతో ఎన్డీయే కూటమి 164 అసెంబ్లీ సీట్లు గెలిచి 94శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పరితపించే వ్యక్తిగా.. ఏడాది కాలంలో తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారులు, ఉద్యోగులను అభినందించారు.

## దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా?



**శ్రీకాకుళం:** వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని, ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబసభ్యుల మీద ప్రమాణం చేసి నిజం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చిందో విచారణకు పిలిచి ప్రశ్నించాలని, ట్యాపింగ్‌లో నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఆమె శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్, జగన్ ఆనాడు నీచ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ చేశారు. నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదని నాపై నిఘా పెట్టారు. నేను ఎవరిని కలుస్తున్నానో గ్రహించి నాకు మద్దతు ఇవ్వకుండా పెద్ద పెద్ద నాయకులను ఆపేశారు. ఇదంతా ఫోన్ ట్యాపింగ్ చేసి జరిపిన కుట్రనే. సుబ్బారెడ్డి చేతిలో నా ఆడియో ఉంది. స్వయంగా నేనే విన్నా. ఆస్తుల విషయంలో కుట్రలు పన్ని సుబ్బారెడ్డితో జగన్ అబద్ధాలు చెప్పించారు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారాయి కాబట్టి ఫోన్ ట్యాపింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో విచారణ జరుగుతోంది. చంద్రబాబుకి అనుకూలంగా మాట్లాల్సిన అవసరం నాకు లేదు. జగన్ తీరు అలీబాబా 40 దొంగల మాదిరిగా ఉంది. ఇంత చేసిన జగన్‌కు ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు అంటే ఎలా? దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా? ఫోన్ ట్యాపింగ్ కేసులో సుబ్బారెడ్డిని కూడా పిలిచి విచారణ జరపాలి. ఫోన్ ట్యాపింగ్ నా వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుంది. నా ఫోన్ మాత్రమే అని భావించాను.. వందల మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఇప్పుడే తెలుస్తుంది. అందరికీ న్యాయం జరగాలి"అని షర్మిల అన్నారు.

## విశాఖకు ఇంటర్నేషనల్ బ్రాండ్...

**విశాఖపట్టణం :** అంతర్జాతీయ స్థాయిలో మరోసారి విశాఖపట్నం మార్మోగ నుంది. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు విశాఖలో జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో యోగా దినోత్సవ వేడుకలు జరిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే విశాఖ సిటీ పర్యాటకంగా గుర్తింపు పొందింది. వాణిజ్యపరంగా అభివృద్ధి సాధిస్తోంది. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మెగాసిటీగా గుర్తింపు సాధించింది. అందుకే సిటీ ఆఫ్ డెస్టినీ గా పేర్కొంటారు. ఇక టూరిజం అంటే విశాఖ అని అంతర్జాతీయ పర్యాటకులు భావిస్తారు. అటువంటి చోట ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరుపుతుండడంతో.. మరోసారి అంతర్జాతీయ స్థాయిలో విశాఖ చర్చకు దారితీస్తోంది. యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చింది భారత్. అందుకే యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈసారి విశాఖలో జరిగే వేడుకలకు హాజరవుతానని ముందుగానే ప్రకటించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మోడీ.. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సాగర తీరానికి వస్తానని రాష్ట్ర ప్రభుత్వానికి ఆఫర్ ఇచ్చారు. ఇది ఒక విధంగా చెప్పాలంటే విశాఖ అభివృద్ధికి అడుగులు పడినట్టే. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయి. ఆర్థిక రాజధానిగా విశాఖ మారుతున్న క్రమంలో ఇటువంటి అంతర్జాతీయ వేడుకలకు వేదికగా నిలవడం శుభపరిణామం.ప్రధాని విశాఖ పర్యటనక సంబంధించి షెడ్యూల్ ముందుగానే ఖరారు అయింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. ఈనెల 20న ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకోనున్నారు. ఆ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆ తరువాత రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖ బీచ్ రోడ్ లో యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. అదేరోజు మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖకు ప్రముఖుల తాకిడి పెరిగింది. ఇప్పటికే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆయన ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకనున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 20 జూన్ 2025

3

www.viswamvoice.com




# నియోజకవర్గంలో 11 పంచాయతీ కార్యదర్శులు బదిలీలు

**కొత్తపేట జూన్ 19.విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చిన సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తపేట నియోజకవర్గంకు సంబంధించి 11 గ్రామపంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరిగాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 47 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఇందులో ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారు 26 మంది ఉండగా రిక్వెస్ట్ బదిలీలు 21 జరిగాయి. ఇవేగాక మరికొన్ని వేరే జిల్లాల బదిలీలు కూడా కూడా జరిగాయి. కొద్ది నెలల క్రితం గ్రామ పంచాయతీ గ్రేడ్-3,4 కార్యదర్శులతో పాటు సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శిలకు,పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ లకు పదోన్నతులు వచ్చాయి. ఆ సమయంలో గ్రేడులతో సంబంధం లేకుండా నియామకాలు జరిగాయి. అయితే తాజాగా




పంచాయతీరాజ్ కమిషనర్ ఏ గ్రేడ్ కార్యదర్శి ఆ గ్రేడ్ లోనే పనిచేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కూడా కొందరు బదిలీలు తప్పనిసరి అయ్యాయి. కొత్తపేట మండలంకు సంబంధించి వాడపాలెంలో పనిచేస్తున్న ఎం. శ్రీరామచంద్రమూర్తిని వానపల్లి బదిలీ చేసి అక్కడపనిచేస్తున్న సిహెచ్ నరసింహారావును వాడపాలెం కి బదిలీ చేశారు. అలాగే మందపల్లి పంచాయతీకి ఐ పోలవరంమండలం పశువులంక లో పనిచేస్తున్న ఎం వెంకటరావును బదిలీ చేశారు. ఆలమూరు మండలంకు సంబంధించి పది నెలల క్రితం బదిలీపై వచ్చిన చొప్పెల్ల గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి ఇప్పుడు రాజనగరం మండలం శ్రీకృష్ణపట్నం బదిలీపై వెళ్లారు. చెముడులంక కార్యదర్శి సిహెచ్ నవీన్ అక్కడ సమర్థవంతంగా పనిచేయలేకపోవడంతో కపిలేశ్వరపురం మండలం వెస్ట్ కండ్రిక బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుమ్మిలేరు కార్యదర్శి ఎన్.శ్రీ లలితను బదిలీ చేసారు. ఈమె గ్రేడ్ -3 కార్యదర్శి కావడం వల్ల చెముడు లంక బదిలీ చేసి గుమ్మిలేరు కు రామచంద్రాపురం మండలం హాసనబాద(గ్రేడ్ 1)పనిచేస్తున్న కె.రాజేష్ కుమార్ (గ్రేడ్ 4)ను బదిలీ చేసారు. రావులపాలెం మండలం సంబంధించి ఇటీవల మృతి చెందిన రావులపాడు కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం స్థానంలో కొత్తపేట మండలం మోడేకుర్రు( గ్రేడ్ 3 )పంచాయతీలో పనిచేస్తున్న ఎస్ రాజరాజేశ్వరి (గ్రేడ్ 2) నియమించారు. ఆత్రేయపురం మండలంకు సంబంధించి లొల్ల కార్యదర్శి జె. సాయిరామారెడ్డిని ర్యాలి గ్రామానికి బదిలీ చేసి అక్కడ పనిచేస్తున్న కె.ఎస్ ఆర్ రామకృష్ణాచార్యలను లొల్లకు బదిలీ చేశారు. అలాగే నార్కెడిమిల్లి గ్రేడ్ 3 పంచాయతీలో పనిచేస్తున్న జి శ్రీనివాసరావు గ్రేడ్ 4 కార్యదర్శిని కాట్రేనుకోన మండలం ఉప్పిడి గ్రామపంచాయతీకి బదిలీ చేశారు.

## కనీస సౌకర్యాలు లేని గౌతమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో గౌతమి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పబ్లిక్ స్కూల్ నందు పిల్లలకు ఎలాంటి సదుపాయాలు లేకుండానే నిర్వహిస్తున్న మండల అధికారులు,జిల్లా అధికారులు స్పందించని వైనం. ఈ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఎలాంటి ఫైర్ ఎక్విప్మెంట్ లేకుండానే నిర్వహిస్తున్నా మండల ఎంఈఓ స్పందించని వైనం. విద్యార్థులకు జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనే ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి.

## కోటికేశవరం మృతుల కుటుంబాలను పరామర్శించిన బత్తుల.

బిమృతుల కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం.



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** మండలంలోని కోటికేశవరం గ్రామానికి చెందిన పీతల రాకేష్, గుమ్మడి హర్ష సీతపల్లి పార్టీ నిమిత్తం వెళ్లి వాగులో స్నానానికి దిగి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. గురువారం రాజానగరం శాసనసభ్యుల బత్తుల బలరామకృష్ణ రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతులకు పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. మృతుల స్వగ్రామ0 కోటికేశవరం వెళ్లి మృతుల కుటుంబ సభ్యులు పరామర్శించి, మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. చేతికి అందొచ్చిన కొడుకులను కోల్పోవడం చాలా బాధాకరమని వారిని ఓదార్చారు. మృతులు పీతల రాకేష్, గుమ్మడి హర్ష కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడే సింధు కామేష్, జన సైనికులు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ఆకుల వీర్రాజుకు మాతృవియోగం.. ఆదిరెడ్డి,పలువురు నేతలు సంతాపం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల వీర్రాజు మాతృమూర్తి ఈశ్వరమ్మ మృతికి సంతాపంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేకమంది ప్రముఖులు గురువారం ఉదయం ఆయన స్వగృహానికి విచ్చేసి పరామర్శించి సంతాపం తెలియజేశారు.జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జెవివి అప్పారెడ్డి, కార్యదర్శి వి.టి.వి.సుబ్బారావు, కోశాధికారి కే సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు నక్క రాజబాబు కరిబండి గనిరాజు, వెలుగుబంటి అచ్యుత రామ్,బొంత శ్రీహరి, కొలిమళ్ళ రఘు, ఇయ్యపు మురళి, నయనాల కృష్ణారావు, వాకచర్ల కృష్ణ, నామన వాసు, మెట్ల ఏసు పాదం,కొత్తూరు బాల నాగేశ్వరరావు, బొప్పన రత్నాజీ, బి విష్ణుమూర్తి మరియు అనేకమంది నగర ప్రముఖులు విచ్చేసి వీర్రాజుకి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

# సీతానగరం రామాలయానికి అడ్డుగా స్వీట్ షాప్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం సెంటర్లో కొలువైన పురాతన సీతారాముల ఆలయము ముందు భాగంలో అక్రమంగా నిర్మించిన స్వీట్ షాప్ స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తుంది. ఆలయ దర్శనానికి, ఉత్సవాలు అడ్డుగా ఉన్న ఈ నిర్మాణంపై రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని ఈ సీతారాముల ఆలయం స్థానిక ప్రజలకు ఎంతో ఆత్మీయమైనది. నిత్యం భక్తులతో కళకళలాడేఈ ఆలయానికి ఎదురుగా ఓ స్వీట్ షాప్ అక్రమంగా నిర్మించడం వల్ల ఆలయ ప్రాంగణానికి వెళ్లే దారి ఇరుకుగా మారిందని, భక్తులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ఆక్రమణ నిర్మాణం తొలగించాలని స్థానిక ప్రజలు పలుమార్లు పంచాయతీ కార్యాలయం మరియు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆరోపిస్తున్నారు. కొందరు అధికార పార్టీ నాయకులు అండదండలతోనే ఈ స్వీట్ షాప్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, అందుకే అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు బహిరంగంగా



విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్వీట్ షాప్ ఆలయానికి అడ్డుగా నిలపడం పట్ల స్థానికులు ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించి ఆలయ వైభవానికి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అధికారులు ఎప్పుడు స్పందిస్తారో వేచి చూడాలి.

# సత్యసాయి మంచినీటి పథకం కార్మికులకు పూర్తిస్థాయి బకాయిలు చెల్లించాలి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ద్వారా సుమారు 5 మండలాలలో విస్తరించి ఉన్న సుమారు 85 గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా 53 మంది కార్మికులు రాత్రి పగలు తేడా లేకుండా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. ప్రాణాంతకమైన కరోనా వైరస్ కు కూడా భయపడకుండా కరోనా సమయంలో కూడా ప్రజలకు మంచినీరు అందించారు. అలాంటి ఈ సత్యసాయి కార్మికులకు సుమారు 18 నెలలుగా జీతాలు పిఎఫ్ ఎస్ఐలు లేక కార్మికులు, కార్మిక కుటుంబాలు ఆకలితో పస్తులు ఉండాల్సి వస్తుందని కార్మికులు వాపోతున్నారు.జీతాలు రావాలంటే సమ్మె చేయాల్సిందే అన్నట్టుగా ఈ



ప్రాజెక్టు యొక్క యాజమాన్యం వ్యవహరిస్తుంది .సమ్మెలు చేసిన ధర్నాలు చేసిన అరకొర జీతాలు ఇస్తున్నారు తప్ప పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదు. ప్రాజెక్టు యొక్క మెయింటినెన్స్ కూడా అస్తవ్యస్తంగా తయారయింది. చెడిపోయిన పంపులు మోటార్లు తుప్పు పట్టిన పైపులైన్లు ఎక్కడికక్కడ లీకులు, జీతాలు లేకపోయినా చెడుపోయిన యంత్ర సామాగ్రితో కార్మికులకు తప్పని తిప్పలు, ఒక ప్రక్కన బడులు తెరిచిన పిల్లలను బడుల్లో చేర్పించాలంటే ఫీజులు కట్టలేని పరిస్థితి, మరి ఇలాంటి దయనీయమైన పరిస్థితిలో ఉన్నటువంటి సత్యసాయి మంచినీటి పథకం కార్మికులను పూర్తిస్థాయి బకాయి జీతాలు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారిని కాంట్రాక్టర్ వారిని కార్మికులు కోరుచున్నారు.

# భారత్ శరవేగంగా పురోగమనం వైపు పయనిస్తుంది - కంటిపూడి.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి - నీరుకొండ.






**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** భారత్ శరవేగంగా పురోగమనం వైపు పయనిస్తుందని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధాన సంకల్పమని భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు కంటిపూడి సర్వారాయుడు అన్నారు. గురువారం కోరుకొండ భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో భాజపా మండల అధ్యక్షులు అడపా సుధీర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా అధికారం చేపట్టి 11 సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వికసిత భారత్ అమృత కాలంసేవ, సుపరిపాలన, పేదల సంక్షేమంతో పాటు కేంద్ర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని సుధీర్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంటిపూడి మాట్లాడుతూ మోడీ ఆధ్వర్యంలో దేశానికి ప్రతిష్ట రక్షణ, ఇతర దేశాలతో మంచి సంబంధాలు, కేంద్ర సంక్షేమ నిధులు నేరుగా లబ్ధిదానికి అందిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంతో పాటు టూరిజం అభివృద్ధికి కేంద్రం పెద్దపేట వేస్తుందని తద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి నీరుకొండ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ "సింధూర్" ద్వారా భారత్ నారీశక్తి దెబ్బ యావత్ ప్రపంచానికి చాటిచెప్పి, ప్రజల ప్రాణాలకు ఆస్తులకు నష్టం కలగకుండా ఉగ్రవాద నిర్మూలనే ధ్యేయంగా యుద్ధానికి కొత్త భాష్యం చెప్పారన్నారు. గుర్రాల వెంకట్రావు మాట్లాడుతూ భారత్ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 10వ స్థానంలో ఉండేదని, మోడీ ప్రస్తుతం నాలుగో స్థానం నుండి 2047 నాటికి భారత్ ను ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. భాజపా జిల్లా నాయకురాలు మద్దిపాటి రజిని భాజపా శ్రేణులతో ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి తోడ్పడేలా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కంటిపూడి, గుర్రాల తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు అడబాల గణపతి, నీలపాల వెంకన్న, శీర్ల రాధాకృష్ణ, పెనకటి రాంబాబు, సామవేదం రమణి, పచారి నరసింహమూర్తి, తగరంపూడి గణపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీ డబ్బులకు అలవాటు పడి కుటుంబం రోడ్డున పడుతుంది యువత భవిష్యత్తు పై అవగాహన ఎస్సై అశోక్



**కొత్తపేట జూన్ 19.విశ్వం వాయిస్ న్యూస్.** ఆలమూరు మండలం గంగిరెడ్ల కాలనీలో యువతి యువకులకు భవిష్యత్తు అవగాహన గురించి అశోక్ మాట్లాడారు ఆలమూరు మండలం చుట్టుపక్కల గ్రామాలలో ఆగతాయి కుర్రవాళ్ళు భవిష్యత్తు ఆలోచన లేకుండా చెడు వ్యసనాలకు లోనై భవిష్యత్తు పాడు చేసుకుని రోడ్ల పాలు అవుతున్నారని తల్లి తండ్రి చదువు గురువు బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ సంపాదన కోల్పోతూ ఈజీ డబ్బులకు అలవాటు పడుతున్నారని దాని ద్వారా కుటుంబం రోడ్డున పడుతుందని ఎస్సై తెలిపారు. అందుకే తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండి ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని గ్రామస్తులకు తల్లిదండ్రులకు వివరించారు.అంతేకాకుండా సెంటర్లో రోడ్ల పైన రాష్ డ్రైవింగ్ లో ఫ్లెక్సీలు కట్టి ట్రాఫిక్ అంతరాయం ప్రజలను ఇబ్బంది పెట్టడం చేస్తే చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు భయం కలిగించే రీతిలో అధికారంలోకి వస్తే, చూస్తామంటూ ఫ్లెక్సీలు ముత్యాల బాబ్జి



**కొత్తపేట జూన్ 19. విశ్వం వాయిస్ న్యూస్ :** చంద్రబాబు పాలన చూసి ఓర్వలేకే వైసీపీ నేతలు అరాచక చర్యలును ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్.డి.ఏ సుపరిపాలన, చంద్రబాబు పాలనా దక్షత చూసి ఓర్వలేక వైసిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, అ పార్టీ నేతలు రాష్ట్రంలో అరాచక శక్తులకు పరామర్శలు పేరుతో రౌడీలు, గుండాలను వెంటేసుకుని తిరుగుతున్నారు. ప్రజలకు భయం కలిగించే రీతిలో, అధికారంలోకి వస్తే, చూస్తామంటూ ఫ్లెక్సీలు కడుతున్నారు.గ్రామాల్లో సైతం వైసీపీ నేతలు ఇదే ధోరణి అవలంబించాలని ఆ పార్టీ కోరుకుంటోంది. కూటమి ప్రభుత్వం హామీలు అమలుతో ప్రతిపక్షంలో ఆందోళన పెరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన హామీలను అమలుపరుస్తుంది అరాచక వాదులకు అడ్డుకట్ట వేసేలా పోలీసు యంత్రాంగం పనిచేయాలని కోరుతున్నాం అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి.మహ్మద్ మీరాన్ షరీఫ్.జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు.కముజు గంగాధరం క్లస్టర్ ఇంచార్జి తెలియజేశారు.

## విశాఖ ఆర్కే బీచ్ వరకు సాగిన యోగాంధ్ర ట్రయల్ రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొత్తపేట జూన్19. విశ్వం వాయిస్ న్యూస్.** 21వ తేదీన జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి మధురవాడలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాలతో కలిసి గురువారం పరిశీలించారు. అక్కడి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. అనంతరం మధురవాడ నుంచి యోగాంధ్రా కార్యక్రమం జరగనున్న ఆర్కే బీచ్ వరకు జరిగిన ట్రయల్ రన్ లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్నారు.ప్రధాని మోదీ హాజరుకానున్న ఈ కార్యక్రమం దిగ్విజయవంతమై ప్రపంచం దృష్టిని ఆకర్షించనుందని,అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే, నర్సీపట్నం నియోజకవర్గ యోగాంధ్ర కార్యక్రమం ఇన్చార్జ్ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.

# తక్కువ సమయంలో ఆర్యాపురం బ్యాంకు ఎన్‌పిఏ తగ్గించడం ఓ చరిత్ర

**ఆర్యాపురం బ్యాంకుని గాడిన పెడుతున్నాం**
**పాలకవర్గం బ్యాంక్ సిబ్బంది సహకారంతో మరింత అభివృద్ధి**
**11మాసాల్లోనే సాఫ్ నుంచి బయటకు తెచ్చి, డివిడెండ్ ప్రకటించాం**
**నా గౌరవ వేతనాన్ని ప్రతిభ గల పేద విద్యార్థులకు అందిస్తున్నాం**
**పాత్రికేయుల సమావేశంలో ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గడిచిన ఐదేళ్లలో కుదేలైన ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ ని గాడిలో పెట్టి, ఏపీలో అగ్రగామి బ్యాంకుగా చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు చెప్పారు. గత పాలక మండలి నిర్వాకం వలన 22. 45 శాతానికి చేరుకున్న ఎన్ పిఏ 5.71శాతానికి తగ్గించి, బ్యాంకుని మళ్ళీ పూర్వ స్థితికి తెచ్చామన్నారు. సాఫ్ ఆంక్షలను కూడా తొలగింప చేసి, తద్వారా మెంబర్లకు ఆగిపోయిన డివిడెండ్ ను 2024 -25 సంవత్సరానికి పునరుద్ధరించామని ఆయన చెబుతూ ఇది నిజంగా గర్వంగా ఉందన్నారు. గురువారం మధ్యాహ్నం బ్యాంకు వైస్ చైర్మన్ పోలాకి పరమేశ్వరరావు, డైరెక్టర్లు యెనుముల రంగారావు (రంగబాబు), పిల్లి శ్యామ్ కుమార్, పడాల శ్రీనివాసరావు, యర్రమోతు ధర్మరాజు, యాళ్ల వెంకట్రావు, ముగిది శ్రీనివాసరావు(కాపు), కప్పల సూర్య ప్రకాశరావు, నీలపాల సూర్య సత్యనారాయణల తో కల్సి బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదీ ఆదివారం స్థానిక శ్రీ పోతుల వీరభద్రరావు మున్సిపల్ స్టేడియంలో 106వ సాధారణ మహాజన సభ సందర్భంగా మెంబర్లకు గిఫ్ట్ లు అందించే కార్యక్రమాన్ని నిర్వహించగా, అనూహ్య స్పందన లభించిందని శంకరరావు చెప్పారు. అదేరోజు మధ్యాహ్నం స్టేడియం దగ్గర గల శ్రీవేంకటేశ్వర గంటా గనిరాజు కళ్యాణ మంటపంలో సభ నిర్వహించి పలు అంశాలు చర్చించి, ఈ ఏడాది 12శాతం డివిడెండ్ ప్రకటించామని ఆయన తెలిపారు. 2014నుంచి 2019వరకు తానూ చైర్మన్ గా గల పాలకవర్గం చేపట్టిన కార్యక్రమాల వలన బ్యాంకు అభివృద్ధిలో కొనసాగిందని, అయితే గత ఐదేళ్లలో నామినేటెడ్ పాలక వర్గం అవగాహన లేకుండా వ్యవహరించడం వలన బ్యాంకు ప్రగతి కుంటుపడిందని ఆయన అన్నారు. ఫలితంగా ఎన్ పిఏ పెరిగిపోయి, బ్యాంకు సాఫ్ లోకి వెళ్లిపోయిందని, బ్లాక్ లిస్ట్ లోకి వెళ్లిన బ్యాంకుని దారిలో పెడతామని గత ఏడాది జూలై 20న జరిగిన ఎన్నికల్లో హామీ ఇచ్చామని, అందరి ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిచి జూలై 23న తమ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టి బ్యాంకు పురోభివృద్ధిపై దృష్టి పెట్టిందని, 11మాసాల్లోనే 2745ఎన్ పిఏ ఖాతాలను 573కి తగ్గించామని, 115కోట్ల రూపాయల బకాయిల్లో 95కోట్లు వసూలు చేయడం ద్వారా బ్యాంకు చరిత్రలో ఒక రికార్డు నెలకొల్పామని శంకరరావు చెప్పారు. గత పాలకవర్గం రుణాల మంజూరు మీద దృష్టి పెట్టకపోవడం వలన బ్యాంకు ప్రగతి ఆగిపోయిందని, అయితే తమ పాలక వర్గం వచ్చిన వెంటనే రుణాల మంజూరు మీద కూడా దృష్టి సారించడం వలన 96. 58కోట్ల రూపాయల రుణాలు మంజూరుచేశామని, ఫలితంగా డిపాజిట్లలో అప్పుశాతం ( సిడి రేషియో)59. 41 నుంచి 72. 85 శాతానికి పెంచామని శంకర రావు వివరించారు. 2020 మే 11నుంచి బ్యాంకు పై శాప్ ఆంక్షలు విధించబడ్డాయని, తమ పాలకవర్గం, సిబ్బంది కృషి వలన ఎన్ పిఏ రికవరీ సాధించడంతో ఈ ఏడాది మే 5న సాఫ్ ఆంక్షలు ఎత్తివేసిందని శంకరరావు వివరించారు. సాఫ్ ఆంక్షలతో బ్లాక్ లిస్టులోకి వెళ్లిపోవడం వలన గత నాలుగేళ్లు డివిడెండ్ ను మెంబర్లు నష్టపోయారన్నారు. ఈ ఏడాది డివిడెండ్ ఎలాగైనా ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేసి, మొత్తానికి అనుమతి సాధించే 12శాతం డివిడెండ్ ప్రకటించగలిగామని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో తగు జాగ్రత్త కోసం క్లౌడ్ బేస్డ్ బ్యాంకింగ్ లోకి వెళ్లాలన్న సూచన మేరకు ఆ దిశగా అడుగులు వేస్తున్నామని శంకరరావు చెప్పారు. దీనివలన ఫోన్ పే, గూగుల్ పే సౌకర్యాలు వస్తాయని, దీనివలన ఖాతాదారులు బ్యాంకుకి రాకుండానే చెల్లింపులు చేసుకోవచ్చని ఆయన అన్నారు. కోటగుమ్మం బ్రాంచిని నూతన భవనంలోకి మార్పుచేశామని ఆయన చెబుతూ ఖాతాదారుల కోసం పెద్ద సైజులో లాకర్ల హబ్ కూడా ఏర్పాటుచేశామని ఆయన చెప్పారు. బ్యాంకులో సర్ఫయిస్ చట్టం అమలు పరుస్తున్నామని , దీని ద్వారా సహకార చట్టం ప్రకారం ప్రయివేటు ఏజన్సీల ద్వారా లోన్ రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. . 2011- 2012 సంవత్సరాలకు ఇన్కమ్ టాక్స్ డిపార్ట్ మెంట్ నుంచి బ్యాంకుకు గతంలో తమ పదవీ కాలంలో 7కోట్ల రూపాయల రిఫండ్ రాబట్టామని శంకరరావు చెబుతూ, ఇప్పుడు మళ్ళీ తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టి, 72లక్షలు రిఫండ్ గా రాబట్టినట్లు తెలిపారు. 9మాసాల్లో 31కోట్ల రూపాయల లాభం వచ్చిందని, సిబ్బంది జీతాలు, ఖర్చులు పోను 12కోట్ల 54లక్షల రూపాయల నికర లాభం వచ్చిందని ఆయన తెలిపారు. మార్చి 31నాటికి మూలధనం రూ 16. 46కోట్లు, డిపాజిట్లు రూ 678. 23కోట్లు, రుణాలు రూ 474. 84కోట్లు , సిడి రేషియో 70. 01శాతం, గ్రాస్ ఎన్ పిఏ 5. 71శాతం, నెట్ ఎన్ పిఏ 0 శాతంగా ఉన్నాయని ఆయన వివరించారు. బ్యాంకు చైర్మన్ గా తనకు వచ్చే గౌరవ వేతనాన్ని ప్రతిభ గల పేద విద్యార్థులకు అందజేస్తున్నామని శంకరరావు చెప్పారు. గతంలో ఐదేళ్లు కూడా ఇలాగే చేసానని ఆయన గుర్తుచేశారు. ఈ ఏడాది 55మంది విద్యార్థులకు 4లక్షల 68వేల రూపాయలను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతులమీదుగా నిన్నటి రోజున అందజేశామని ఆయన చెప్పారు. తన తండ్రి స్వర్గీయ చల్లా అప్పారావు దీవెనలతో నీతినిజాయితీగా పనిచేస్తున్నానని, ఒక విద్యార్థి చదువుకు దోహదం చేస్తే, అతడి ద్వారా మరింతమందికి స్ఫూర్తి కలుగుతుందని తన తండ్రి చెప్పేవారని, ఆయన అడుగుజాడల్లో తన గౌరవ వేతనాన్ని ప్రతిభగల పేద విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన చెప్పారు. వైస్ చైర్మన్ పోలాకి పరమేశ్వరరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నామినేటెడ్ పాలకవర్గం బ్యాంకుని సర్వనాశనం చేసిందన్నారు. డిపాజిట్లు పెంచకుండా, రుణాలు ఇవ్వకుండా బ్యాంకుని ఎందుకూ కాకుండా చేసేశారని ఆయన పేర్కొంటూ శంకరరావు సారథ్యంలో తమ పాలకవర్గం ఏర్పడ్డాక బ్యాంకుమళ్ళీ ప్రగతిపథంలోకి అడుగుపెట్టిందన్నారు. 106సంవత్సరాల సిబీచరిత్ర గల ఆర్యాపురం బ్యాంకు 2019వరకు అందరి సహకారంతో అభివృద్ధిలో నడిచిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో నామినేటెడ్ పాలకవర్గం చేసిన నిర్వాకం వలన బ్యాంకు తిరోగమనంలోకి వచ్చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నెలరోజులకే జరిగిన ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకారంతో కూటమి మద్దతుతో శంకరరావు సారథ్యంలో తమ టీమ్ ని అఖండ మెజార్టీతో గెలిపించారని ఆయన గుర్తుచేసారు. శంకరరావు తన అనుభవంతో బ్యాంకు అభివృద్ధిపై దృష్టిపెట్టి గాడిన పెడుతున్నారని ఆయన అన్నారు. డైరెక్టర్ యెనుముల రంగబాబు మాట్లాడుతూ స్వర్గీయ సరిపెల్ల విశ్వేశ్వర వరప్రసాద్ నెలకొల్పిన ఆర్యాపురం బ్యాంకు 106సంవత్సరాల చరిత్ర కల్గి ఉందన్నారు. అయితే ఏ బ్యాంకు అయినా రుణాలివ్వడం, వసూలు చేయడం చేస్తేనే దానిద్వారా బ్యాంకు మనుగడ సాగిస్తుందని, బ్యాంకుకి ఆక్సిజన్ లాంటి ఈ సూత్రాన్ని గత పాలకవర్గం పట్టించుకోలేదన్నారు. శంకరరావు చైర్మన్ అయ్యాక బ్యాంకుని అభివృద్ధి చేయడంపైనే దృష్టి పెట్టారని, వచ్చే నాలుగేళ్లలో మరింతగా పరుగులుపెట్టిస్తామని ఆయన చెప్పారు. డైరెక్టర్స్ శ్రీనివాస కాపు,పిల్లి శ్యాం కుమార్ మాట్లాడుతూ రికవరీ విషయంలో సిబ్బందితో పాటు పాలకవర్గాన్ని కూడా పనిలో పెట్టారని అన్నారు. ఆర్యాపురం బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కార్మికుల పట్ల శ్రద్ధ చూపించకపోవడం అన్యాయం

**భవన నిర్మాణ కార్మికుల వేదన అర్థం కాదా?**
**100 రోజుల హామీ ఏమయ్యింది, ఎన్నాళ్ళు ఈ యాతన**
**ఇప్పటికైనా మమ్మల్ని పట్టించుకోండి**
**అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలు వారికి గుర్తుకొస్తున్నాయి. ఒక్క భవన నిర్మాణ కార్మిక శాఖ మాత్రమే వారికి గుర్తుకు రావటం లేదు. 2018 నుండి కార్మిక శాఖ ద్వారా అనేక పథకాలు ఇచ్చారు. అవే పథకాలు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. కార్మికుల పేరు చెప్పి చెస్ విధానాన్ని ఇప్పటికీ వసూలు చేస్తూనే ఉన్నారు కానీ కార్మికులకు న్యాయం జరగదు. అసంఘటిత కార్మికులని ఒక ముద్ర వేసి 110 రూపాయలు కట్టించుకుంటున్నారు. రెన్యువల్స్ 60 రూపాయలు కట్టించు కుంటున్నారు ప్రభుత్వం వీటి మీద శ్రద్ధ పెట్టినంత కార్మికుల మీద ఎందుకు పెట్టలేకపో తున్నారు. ఇంకా ఎంతకాలం ఈ నిరీక్షణ. తక్షణం ప్రభుత్వం స్పందించాలి ' కార్మిక నేతలు కోరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వీరందరి కలయికతో కార్మికులకు మంచి జరుగుతుం దని ఆశయంతో ఆనాడు ఓట్లు వేసి గెలిపించు కున్నాం కానీ ఈ రోజున 100 రోజులు మేనిఫెస్టో అని 365 రోజులు దాటిన ప్రభుత్వానికి ఎప్పటికీ గుర్తుకు రాని పరిస్థితి తయారయింది. ఒకపక్క కార్మికుల పనులు లేక అనేక ఇబ్బందులు పడుతూ రోడ్డున పడుతున్నారు ఇతర రాష్ట్ర వాళ్ళు వలసలు వచ్చి అతి సవక రేట్లు పనులు చేస్తూ ఉన్నారు. దీనివలన ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి అసంఘిక కార్మికుల పరిస్థితి అగమ్య గోచారంగా తయారైందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రత్యేకమైన దృష్టి పెట్టి కార్మికులకు ఒక మార్గాన్ని చూపించాలని లేకపోతే కార్మికులే ప్రజాప్రతినిధులకు వచ్చే సమయం వచ్చిందని అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ తెలియజేశారు. వాసంశెట్టి సుభాష్ కి భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య అధ్యక్షులు బొజ్జ రామకృష్ణ రాజమహేంద్రవరం వంద రోజులలో అసంఘటిత కార్మికులకు మంచి మేలు చేస్తామని ప్రభుత్వంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల పట్ల ఏ విధమైన శ్రద్ధ చూపించకపోవడం ఇప్పటికీ 365 రోజులు అయినది కానీ ఆంధ్రప్రదేశ్లో శ్రామికుడు ప్రతి బిల్డింగ్ కట్టుటకు గాను ఉన్నాడు కానీ అదే అసంఘటిత కార్మికుడు పేరు చెప్పి బిల్డింగులు వద్ద సెస్సు వసూలు చేస్తూ ఉన్నారు కానీ అసంఘటిత కార్మికుడు అని ఒక ముద్ర వేసి వారికి బి ఓ సి అనే కార్డు ఇచ్చి 110 రూపాయలు కట్టించుకుని ఐదు సంవత్సరాలకి రెన్యువల్ 60 రూపాయలు కట్టించుకొని తద్వారా వారికి మ్యారేజ్ స్కీం కానీ డెలివరీ స్కీములు గాని సహజ మరణం స్కీమ్ గాని ఆక్సిడెంట్ అయినచో పరిహారము గాని ఆక్సిడెంట్ లో చనిపోయిన వారికి పరిహారము గాని నేషనల్ అకాడమీ కోర్సులో ట్రైనింగ్ విధానాన్ని గాని కార్మికుడు స్కాలర్షిప్ విధానాన్ని గాని ఇవన్నీ కూడా మేము కట్టే బిల్డింగులు మీరు వసూలు చేసే సేస్ విధానములో ఉన్నవని ఈరోజుకి కూడా ఒక్కటి అమలు కావటం లేదు. దీనివల్ల అసంఘటిత కార్మికులు చాలా తీవ్రమైన నిరాశతో ఎదురుచూస్తూ ఉన్నారు. అలాగే 2018 నుండి నిలిచిన సుమారు 40 వేల క్లయిమ్స్ వెంటనే విడుదల చేయాలి అని రామకృష్ణ కోరారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ ఆకులు వీర్రాజుని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు జగిరెడ్డి

**కొత్తపేట జూన్ 19. విశ్వం వాయిస్ న్యూస్.** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాతృమూర్తి ఆకుల ఈశ్వరమ్మ 96 సంవత్సరాలు ఇటీవల మరణించినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆకుల వీర్రాజుని రాజమండ్రి ఆయన స్వగృహం వద్ద పరామర్శించారు.వీర్రాజు సోదరుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి,వత్సవాయి కృష్ణంరాజు,సురేష్ రాజు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వానికి ముందు... తరువాత అనే రీతిలో అభివృద్ధి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- 9వ డివిజన్‌లో కోటి 31లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి ముందు... తరువాత అనే రీతిలో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 9వ డివిజన్‌లోని ఎస్‌బీఐ కాలనీ పార్కు వద్ద రూ. 61 లక్షలు, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న హోమ్ కంఫర్ట్స్ వద్ద సుమారు రూ. 70 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ 9వ డివిజన్‌లో ప్రస్తుతం రూ. కోటి 31 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తుండగా... ఈ ఏడాది కాలంలో ఇదే డివిజన్‌లో సుమారు రూ. 7 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. గత వైకాపా మాదిరిగా అభివృద్ధిని ఏదో నాలుగైదు ప్రాంతాలకే పరిమితం చేయకుండా నగరంలోని ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రతి మెయిన్ రోడ్డుకు ఆనుకున్ని ఉన్న ఇంటర్నల్ రోడ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయన్నారు. వాటితో పాటు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. గత వైకాపా పాలకులు ఇదే 9 డివిజన్‌లో కల్వర్టుల నిర్మాణం చేపట్టకుండా ఏడాది కాలం వదిలేసిందని, దాని ఫలితంగా స్థానిక ప్రజలు నానా అగచాట్లు పడ్డారని వివరించారు. వైకాపా ఐదేళ్ల నిర్లక్ష్యం వదిలేసిన నగరంలోని ప్రతి ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. తమది ప్రజల సంక్షేమం కోరుకునే ప్రభుత్వమన్నారు. ఎక్కడ ఏ పని అవసరమో తెలుసుకుని ప్రజల ఆలోచనలకు తగ్గట్టు పనులు చేస్తున్నామన్నారు. ఏడాది కాలం నుంచి నగరంలో రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుంటూ వెళుతున్నామన్నారు. పనుల్లో కానీ... ఆ పనుల్లో నాణ్యత విషయంలో కానీ ఎక్కడా లోపం లేకుండా పనులు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇదే పంథా కొనసాగుతూ ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కోసూరి చండీప్రియ, మరుకుర్తి శివకుమార్, ముసిని బాబురావు, సీహెచ్ రామారావు, విశ్వనాథరాజు, సజ్జా సుబ్బారావు, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మహబూబ్ ఖాన్, సలాది ఆనంద్, తీడా ఆదిబాబు, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి యువనేత రాహుల్ గాంధీ ప్రధానిగా చూడాలి

- మహిళలకు 50% రిజర్వేషన్లు అమలు చెయ్యాలి
- రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అనాథ వృద్ధులకు సేవలు
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి




**రాజమండ్రి, ఉదయ అక్షరం:** గురువారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఉన్న గౌతమి జీవకారణ్య సంఘం అనాథ వృద్ధుల శరణాలయంలో లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి, వృద్ధులకు మామిడి పళ్ళు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేసి ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగగా డాక్టర్ వడయార్, బెజవాడ రంగారావు, దేవత సుధాకర్, జేటి రామారావు, డాక్టర్ శ్రీనివాస్ వడయార్, మోతా శారద, బత్తిన చంద్రావు, కొండ శ్రీను, వాళ్ల వీరభద్రరావు, మాసారపు అప్పారావు, కిషోర్ కుమార్ జైన్, షేక్ జయలలిత, మోర్తా రమేష్ తదితరులు పాల్గొని మామిడి పండ్లు పంచిపెట్టినారు . ఈ సందర్భంగా టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యపరిచే ఉద్దేశంతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి కంకణం కట్టుకొని ఆ దిశగా ప్రైవేటుపరం చేశారని ఇంకా మిగిలిన ప్రభుత్వ రంగ సంస్థలను కూడా నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని, రాహుల్ గాంధీ భారత దేశంలో ఉన్న ప్రజల జనగణనతో పాటు కులగణన ను కూడా చేయాలని మొదటిగా ప్రస్తావించి ఆ దిశగా బిజెపి ప్రభుత్వం జన కులగణన చేసేలా చేశారని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భారతదేశ మహిళలకు కూడా 50% రిజర్వేషన్లు అమలు చేయాలని ఉద్దేశంతో ఉన్నారని, కులగణన చేసిన తర్వాత ఆ దామాషా ప్రకారం ఆ కులానికి రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఇప్పుడు భారతదేశ ప్రజలు కూడా రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి చూడాలని సంకల్పంతో ఉన్నారని అన్నారు. ప్రచార కమిటీ చైర్మన్ వడయార్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాని యువకుడైతే దేశాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని ఆ దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, టౌన్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, సిటీ మండల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యోగా సాధనతో ఆరోగ్యం

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఇ0దుకు కొన్ని నియమాలు పాటించాలని యోగ గురువు జి. కృష్ణమోహన్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 11వ జోగాంధ్ర యోగా0ధ్ర దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శబ్ద, వాయు కాలుష్యం లేని ప్రదేశంలో గాలి, వెలుతురు ఉన్నచోట యోగాసనాలు వేయాలన్నారు. మలమూత్ర విసర్జన అనంతరం ఖాళీ కడుపుతో ఎటువంటి ఒత్తిడి, కోపం, భయం లేకుండా యోగా సాధన చేయాలన్నారు. కాఫీ, టీ వంటివి తగరాదని , బిగువైన దుస్తులు ధరించరాదని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు ఆసనాలు వెయ్యాలని అన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు యోగాసనాలు వేయవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి యోగ ఉపయోగపడుతుందని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా గృహాలలో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 19:** జిల్లాలో మొదటి దశలో ఎస్సీ ఎస్టి లకు సంబంధిం చి ఉచితంగా అనువైన గృహాలలో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పా టు కొరకు ఎంపీడీవోలు ట్రాన్స్కో అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రాధాన్యత క్రమంలో చర్యలు ఏజెన్సీ లు ద్వారా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు డి ఎల్ డి వో లు ఎంపీడీ వోలు, ఏపీ ట్రాన్స్కో అధికారులతో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలు కు ఎస్సీ ఎస్టీ గృహాల సర్వే పురోగతిపై సమీ క్షించారు సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ క్రింద సౌరశక్తి ద్వారా ప్రతి నెల 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించ డానికి కేంద్రం ప్రవేశపెట్టిన పథకమన్నారు. ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు రూఫ్ టాప్ కు అనువైన గృహాలను ఎంపిక చేస్తూ ఉచితంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేసి విద్యుత్ బిల్లులను ఆదా చేయా లని అధికారులను ఆదేశించారు. ఇదొక అద్భుతమైన పథకమని దీని ద్వారా నిరుపేద వినియోగదారులు తా ము జనరేట్ చేసే విద్యు త్తులో వినియోగం పోగా మిగిలిన విద్యుత్తు కు ఆదాయం వచ్చే అవ కాశం ఉందన్నారు ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిం చాలన్నారు.సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పూర్తయి న తర్వాతమీ బ్యాంకు ఖాతాకు 30 రోజుల్లో రాయితీ నిధులు జమ అవుతాయన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలు మినహా మిగిలిన వారు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అయ్యే మొత్తం వ్యయం పై 90 శాతం బ్యాంకులు ఎటు వంటి పూచీకత్తు లేకుండా సిబిల్ రేటింగ్ బట్టి ఎటువంటి ప్రయా సలు లేకుండా ఒకే రోజు రుణం మంజూరు చేస్తార న్నారు. లబ్ధిదారుడు మొత్తం యూనిట్ ఖరీ దులో



10% వాటాగా చెల్లించాల్సి ఉంటుంద న్నారు ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.75 శాతం సబ్సిడీ వడ్డీ రేటుతో రుణాలు అందిస్తాయని, ఈ రుణం కేవలం ఐదేళ్లలో తీరిపోతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ను మీరు వాడుకోగా మిగిలిన విద్యుత్కు యూనిట్ రూ.2.09 వంతున సంస్థ డబ్బులు చెల్లిస్తుంద న్నారు కరెంట్ బిల్లు ఖర్చు భారం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆసరా నిలుస్తాయన్నారు కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకాన్ని ఉపయోగించు కుంటే ఏకంగా 25 సంవ త్సరాల పాటు పైసా విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా వెసులుబాటు కలిగే అవకాశం ఉంద న్నారు ప్రతి ఇంటా బడ్జెట్లో విద్యుత్ బిల్లు పద్దు నెలనెలా పెరుగు తోందని, డిస్కంలు వేసే అదనపు భారాలతో మధ్యతరగతి కుటుంబా నికి వచ్చే బిల్లు ప్రతి నెలా పెరగడం లాంటి సమ స్యలు ఉండవని 25 సంవత్సరాల పాటు పైసా కరెంట్ బిల్లు చెల్లించాల్సి న అవసరం లేకుండా ఈ పథకం సాకారం చేస్తోంద న్నారు. ఈ పథకం అమ లుపై అధికారులు ఇంత వరకు పెద్దగా దృష్టి సారిం చలేదని ఇకపై సమన్వ య లోపాలకు తావు లేకుండా వేగవంతం చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈనెల 25వ తేదీన సమగ్ర సర్వే అనంతరం పూర్తి సమా చారంతో సమావేశానికి హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. ట్రాన్స్కో ఎస్.ఇ ఎస్ రాజబాబు మాట్లా డుతూ ఇళ్లపై ఏర్పాటు చేసుకున్న ప్రాజెక్టుల ద్వారా వచ్చే విద్యుత్కు మించి వాడినా నెట్ మీటరింగ్ విధానంలో బిల్లును లెక్కి స్తార న్నారు. దిగువ మధ్య తరగతి, మధ్యతరగతి వర్గాల వినియోగదారుల విద్యుత్ వినియోగం 225 యూనిట్ల లోపే ఉంటుం దన్నారు. ఇళ్లపై 2 కిలో వాట్ల సౌర ప్రాజెక్టు ఏర్పా టు చేసుకుంటే ఛార్జీల భారాన్ని తప్పించుకోవ చ్చునన్నారు. రెండు కిలోవాట్ల సౌరప్రాజెక్టుతో నెలకు 200 నుంచి 240 యూనిట్ల విద్యుదుత్పత్తి అవుతుందని, కరెంట్ వినియోగంకూడాఆలోపునే ఉంటే ఛార్జీలను చెల్లిం చాల్సిన అవసరమే లేదన్నారు మిగులు ఉన్నట్లయితే యూనిట్ విద్యుత్ను 2 రూపాయల 9 పైసల చొప్పున డిస్కంలే కొంటాయనీ విద్యుదు త్పత్తికి మించి వినియోగిస్తే అదనపు మొత్తానికి టారిఫ్ ప్రకారం డిస్కం బిల్లు వసూలు చేస్తుందన్నారు. ప్యానల్ జీవిత కాలం 25 సంవత్స రాలు కాబట్టి తగిన విధంగా వాడుకుంటే కరెంట్ బిల్లు కట్టే అవసరమే ఉండద న్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవోలు విజయ కుమారి రాజేశ్వరరావు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ట్రాన్స్కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధి వ్యాప్తికి కారణాలపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 19:** నీటి కలుషితం మూలం గా సంక్రమించే అతిసార వ్యాధి నివారణ చర్యల లో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం మున్సిపల్ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులు కీలక భూమిక పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ జలవనరుల శాఖ,వైద్య ఆరోగ్యశాఖలతో సమా వేశం నిర్వహించి డయేరియా వ్యాధి వ్యాప్తికి గల కారణాలపై విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసార వ్యాధి మామూలుగా వైరస్ వల్ల వస్తుందని రెండు సంవ త్సరాల కంటే తక్కువ వయ స్సు కలిగిన పిల్ల లకు రోటా వైరస్ వల్ల సంక్రమిస్తుందన్నా రు. మునిసిపల్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు త్రాగునీటి పైప్లైన్ లీకేజీలపై దృష్టి పెట్టాలని లేని పక్షంలో నీటి కాలుష్యం వల్ల అతిసారవ్యాధి ప్రబలేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. నిత్యం పైప్లైన్ లీకేజీ అంశాలపై దృష్టి పెట్టి నీటి కాలుష్యం మూ లంగా సంక్రమించే వ్యాధులకు కీటక జనిత వ్యాధుల నియం త్రణకు పాటుపడాలన్నారు. అమలాపురం రాజోలు ముమ్మిడివరం, పి గన్నవరం నియోజకవర్గాల లో అక్కడ క్కడ అతిసార వ్యాధి కేసులు




నమోదవుతున్నాయని ఈ వ్యాధి వ్యాప్తిక గల కారణా లను అన్వేషించడంతో పాటు గా వీటి నివారణ చర్యల ను అందరి సమన్వయంతో బలోపేతం చేయాలన్నా రు. ఆర్డబ్ల్యూఎస్ మున్సిపల్ ఇంజనీర్లు నిత్యం త్రాగునీటి నాణ్యత పరీక్షలతోపాటు వేసవి త్రాగునీటి నిల్వల చెరువులకు ప్రవహించే నీటి నాణ్యత ప్రమాణాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి వ్యత్యాసాలు ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పైపుల లీకేజీ పై దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు అరిక ట్టాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వర్షాకాలం ప్రారంభంలో ప్రబలిన అతిసార కేసుల నమోదుపై ఆయన వైద్యాధికారుల ద్వారా సమీక్షించారు. కొన్ని మండలాలలో పైప్ లైన్లు లీకేజ్ కి సంబంధించి ఫిర్యా దులు అందుతున్నాయని జూలై రెండు లోపు అన్ని లీకేజీలను అరికట్టి నివేదిక రూపొందించి సమర్పించాల న్నారు ఇకపై అతిసార వ్యాధి కేసులు నమోదు కాకుండా నీటి కాలుష్య నివారణ చర్య లు ఎక్కడి కక్కడ ఉద్యమ రూపంలో చేపట్టాలని ఆదేశిం చారు జిల్లా పంచాయతీ అధికారులు తమ పరిధిలోని 950 ఓవర్ హెడ్ ట్యాంకులు పక్షం రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా బ్లీచింగ్ తో శుభ్ర పరచాలని ఆదేశిం చారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ల వద్ద నీటి కలు షితం ద్వారా సంక్రమించే వ్యాధులు కీటక జనిత వ్యాధులు నియంత్రణ కొరకు పరిశుభ్రత కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ సి హెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, పంచాయ తీరాజ్ ఎస్సీ పి రామకృ ష్ణారెడ్డి, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గారావు దొర, డి ఐ ఓ, బి వి వి సత్యనా రాయ ణ, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి వరలక్ష్మి, డిపిఓ శాంత లక్ష్మి, డీఈవో షేక్ అలీమ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా సైకిల్లు పంపిణీ



**రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :-** కాపవరం గ్రామంలో హైస్కూల్ నందు ఇతర గ్రామాల నుండి వచ్చే వారికి ఉచితంగా సైకిల్లు ఎంపీటీసీ రెడ్నం సతీష్ సహాయంతో సర్పంచ్ యనమదల మంగదేవి చేతులు మీదుగా కందులపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకట ప్రవీణ్, వినకోటి రాజేష్,వేలుపుకొండ మణికంఠ సాయి ప్రభాస్ తదితరులకు మొట్టమొదట విడతగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీటీసీ రెడ్నం సతీష్ మాట్లాడుతూ అన్న మాట ప్రకారం గడిచిన సవంత్సరం ఇతర గ్రామాల నుండి వచ్చిన వారిని తల్లితండ్రుల అభిప్రాయం ప్రకారం ఆటో మీద ఉచితంగా తీసుకుని రావడం జరిగినదని, మళ్ళీ వాళ్ళ అభిప్రాయం ప్రకారం ఈ రోజు సైకిల్ లను అందజేస్తాము అన్న మాట ప్రకారం ఉచితంగా అందించి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.అలానే వీరే కాకుండా ఎప్పుడైనా ఇతర గ్రామాల నుండి ఎంత మంది విద్యార్థులు కాపవరం హైస్కూల్ నందు జాయిన్ అయి ఉంటే వారందరికీ కూడా ఉచితంగా సైకిల్ పంపిణీ చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గీసాల వీర వెంకట రామ్ ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు ముమ్మిడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు వాసంశెట్టి వెంకట రమణ,వెల్ఫేర్%ఢ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పాలిక శ్రీరామలక్ష్మి,స్కూల్ మాజీ వైస్ చైర్మన్ అడపా రాంబాబు విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** యోగా ఆరోగ్యం, ఆధ్యాత్మిక చైతన్యానికి మార్గద ర్శకంగా నిలుస్తుందని పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నారు. గురువారం స్థానిక కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణమునందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కొని యోగేంద్ర – 2025 కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు ప్రభు త్వ సిబ్బంది వైద్యులతో ప్రజలు విద్యార్థులతో యోగాసనాలువేశారు ఈ సందర్భంగా పార్లమెం ట్ సభ్యులు మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను జీవన శైలిలో భాగంగా చేసుకోవాలన్నా రు ఒత్తిడి అధిగమిం చేందుకు యోగా దోహ దం చేస్తుందన్నారు స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ యోగాను దిన చర్యలో భాగంగా చేసుకొంటే శారీరక, మానసిక ఆరోగ్య పరమైన జీవన శైలి సాధ్యమవుతుందన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్క రించుకొని రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకం గా గత నెల రోజులుగా జిల్లాలో అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తోంద న్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి మాట్లా డుతూ యోగాపై అవగా హన కల్పించడానికి నిర్వహించు కార్యక్రమా లలో మాస్టర్ ట్రైనర్ లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. సచివాలయం స్థాయిలో కూడా ట్రైనర్ల ను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా సచి వాలయ పరిధిలోని వారిని రిజిస్ట్రేషన్ చేసి మూడు దశలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇది ఒక్క రోజులో చేసి వెళ్ళే కార్యక్రమం కాదని ఒక అలవాటుగా చేసు కొని నిరంతరం అభ్యసిం చేలా చేస్తున్నామన్నారు.

ప్రపంచ ప్రజలకు యోగా అనేది ఒక ప్రాచీనమైన శారీరక వ్యాయామము మాత్రమే కాకుండా మానసిక ఉత్తేజాన్ని కలిగించే కార్యక్రమంగా సందేశాన్ని అందించా లన్నారు. రోజువారీ యోగా అభ్యాసం ఆరోగ్యకరమైన జీవన శైలికి ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి యోగాను పాటిం చాల్సి ఉందన్నారు. కిమ్స్ వైద్య సంస్థల ఫౌండర్ మరియు చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుం డా, మానవత్వం, పర్యా వరణ




పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెల కొల్పడానికి కూడా తోడ్పడుతుందన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జా తీ య యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవం తంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఈ ఏడాది అం తర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించు కోబోతున్నామనీ,గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోందనీ ఇది మన భారతీయు లందరికీ గర్వకారణమ న్నారు.ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా ఒక భూమి ఒక ఆరోగ్యం.అనే ఇతివృత్తంతో జరుపు కోబోతున్నామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అమ్మడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తాసిల్దార్ అశోక్ కుమార్ కలెక్టరేట్ పరిపాలనాధి కారి కే కాశీ విశ్వేశ్వర రావు ప్రజా ప్రతి నిధులు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం :** ప్రజా నాయకుడు రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు రావులపాలెంలో అత్యంత ఘనంగా నిర్వహించారు, కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు కాశి ఆధ్వర్యంలో రావులపాలెంలో రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు పేదలకు స్వీట్ పంపిణీ చేశారు, రౌతు కాశి ట్రస్ట్, ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు అలాగే పలువురు మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు రౌతు ఈశ్వరరావు దాసి తెలిపారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాహుల్ పుట్టినరోజు సందర్భంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గ్రంధి శేషగిరిరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి రాజు తదితరులు పాల్గొన్నారు




## వంద మంది పైగా ప్రజలుకు ఉచిత వైద్య సేవలు ప్రముఖుల హాజరుతో విశేష ఆకర్షణ

### పీ.డీ.ఎస్.యూ–జై భీమ్ సైనిక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు డెంటల్ వైద్య శిబిరం



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** పీ.డీ.ఎస్.యూ మరియు జై భీమ్ సైనిక్ సంఘం సంయుక్తంగా రామచంద్రపురం స్థానిక వైయస్సార్ నగర్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన ఉచిత కంటి మరియు డెంటల్ వైద్య శిబిరం కార్యక్రమంలో స్థానిక ప్రజలలో విశేష స్పందన పొందింది.ఈ కార్యక్రమంలో గ్రామీణ,పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేయబడిందని జై భీమ్ సైనిక్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ రాజు, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ నిర్వహణ వహించారు. కపిలేశ్వరపురం ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ యూ. పూర్ణ,సుబ్రహ్మణ్యం, సిబ్బంది కొండలరావు, విజయ్,ద్రాక్షారామ హ్యాపీ డెంట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ పిల్లి వినయ్ కుమార్, డాక్టర్ కె.సుధ కిరణ్, సిబ్బంది శ్రీనివాస్,కె. మౌనిక తమ విలువైన సేవలను అందించారు. కంటికి సంబంధించి వంద మంది పైగా డెంటల్ టెస్ట్ చేసుకున్నారని డాక్టర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తండ్రి సత్యం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామచంద్ర పురం మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, శ్రీధర్,ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రిశ్వంత్ రాయ్,జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ,టీడీపీ పట్టణ అధ్యక్షులు యు.శివ, జనసేన నాయకులు నల్లా వెంకటేష్,గిరి,భీమ్ సైనిక్ నాయకులు పి.రాజ్ కుమార్,మెడికల్ రిప్రజెంట్ మర్రి ప్రసాద్, అరోగ్య సురక్ష మెడికల్ షాపు కరీం,జమాతే ఇస్లాం హిందూ శాఖ అధ్యక్షులు హహ్మద్ అలీష,టీడీపి సీనియర్ నాయకులు పంపిన శ్రీను,ఎల్లూరి యేసు దాసు,ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.యువత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానికులు భారీ సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.మహిళలు, వృద్ధులు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజల అభినందనలు వెల్లువెత్తాయి. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి,సహకరించిన సంస్థలకు,మరియు చొరవ చూపిన విద్యార్థులకు, కార్యకర్తలకు పిడిఎస్ యూ మరియు జై భీమ్ సైనిక్ సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మద్దా ప్రసాద్,అంబటి కృష్ణ, బుంగ కళ్యాణ్,సబ్బిడి విజయ్ కుమార్,వాన పల్లి నాగ రాజు,కరిపోతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కృతి వెంటి పేర్రాజులు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా అవగాహన ర్యాలీ



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం విద్యార్థులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది యోగా అవగాహన ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిఎచ్ రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే యోగప్రక్రియ తప్పని సరి అని, ఆరోగ్యంమే –మహా భాగ్యం అని యోగా ప్రక్రియ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో విశాఖపట్నం వేదికగా జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని పేర్కొన్నారు.విద్యార్థులకు అధ్యాపకులకు ప్రతీ రోజు యోగా,మెడిటేషన్ నేర్పించడం జరుగుతుందన్నారు.విద్యార్థి దశ నుంచి యోగా పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక మెయిన్ సెంటర్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఒక అనాధ వ్యక్తి చనిపోవడంతో విషయం తెలుసుకున్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. సొంతవారికి దహన సంస్కారాలు చేయడానికి నామోషీగా ఫీల్ అయ్యే రోజుల్లో ,ఈ రోజుల్లో కూడా అనాధ శవాలను, మూగజీవాలను హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం అంత్యక్రియలు చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు .భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వహక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి ఎక్కడా ఎవరూ అనాధలుగా పోకూడదని సంకల్పంతో తనకు చేతనైన సాయం చేస్తూ అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చూసిన మెయిన్ రోడ్ లో వ్యాపారస్తులు బాటసారులు పలువురు నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## రాజపూడి రేషన్ షాప్ ఇన్చార్జి డీలర్‌గా నంగన సుబ్బలక్ష్మి శ్రీనివాస రావు

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట మండలం రాజపూడి రేషన్ షాప్ నెంబర్0418015 డీలర్ నంగన నాగేంద్ర అవకతవకలకు పాల్పడటంతో సస్పెండ్ చేసి ఇన్చార్జిగా కీర్తన మహిళా శక్తి సంఘం చెందిన నంగన సుబ్బలక్ష్మి శ్రీనివాసరావుకు ఇన్చార్జిగా బాధ్యత అప్పగించిన ప్రభుత్వం గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నంగన శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. రేషన్ సరుకులు తీసుకునే ప్రజలకు సక్రమంగా రేషన్ అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఉప్పలపాటి బుల్లి అబ్బులు, నంగన నారాయణరావు, కందుల సత్యనారాయణ, బత్తుల వెంకన్న బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐరిష్ హోమ్స్ ఎండి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

### కాకినాడ ఐరిష్ హోమ్స్ ఎండి జన్మదిన వేడుకలు




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లాలోని ఐరిష్ హోమ్స్ రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తుషార జన్మదిన వేడుకలు మార్కెటింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి జన్మదినం సందర్భంగా పలువురు మార్కెటింగ్ సిబ్బంది మరియు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు, పలువురికి ఎండి కార్లు, నివాస గృహాలు పంపిణీ చేశారు . బెస్ట్ అచీవ్మెంట్ మరియు ఉన్నత టార్గెట్లు సంపాదించిన వారికి పలు బహుమతులు అందజేశారు. రక్తదానం చేసిన సిబ్బందిని సంస్థ చైర్మన్ ఎన్ శేఖర్ అభినందించారు. అనంతరం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మార్కెటింగ్ సిబ్బందికి స్థానికులకు విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కరప మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంటా ఉమామహేశ్వరరావు, ఎస్ సతీష్, కృష్ణరాజు, గోపాల రాజు, కొప్పుల సురేష్ మరియు వివిధ రియల్ ఎస్టేట్ సంస్థల యాజమానులు మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని తీసుకోవాలి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** వర్షాకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం. వరలక్ష్మి పేర్కొన్నారు.
రమణయ్యపేటలో కొత్తూరు అంగన్వాడి కేంద్రంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ కాలంలో కాఫీ, టీ , శీతల పానీయాలు తీసుకో రాదన్నారు. కొవ్వు తీసిన పాలను తీసుకోవాలన్నారు. పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని, మంచినీరు అధికంగా తాగాలన్నారు. తాజా నిమ్మరసం, కొబ్బరి నీరు తీసుకోవాలన్నారు. పొట్టు తీయని ధాన్యాలు మేలని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్త అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థులకు విలువల విద్య పాఠ్య పుస్తకాలు సిద్ధం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు శుభవార్త

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ప్రభుత్వం మరో శుభవార్తను వినిపించింది. ఇటీవల తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పేరుతో పాఠ్య పుస్తకాలు, బూట్లను విద్యార్థులకు అందించిన ప్రభుత్వం తాజాగా మరో ఆలోచన చేసింది. విద్యార్థులలో నైతిక విలువను పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విలువల విద్యను అందించే పాఠ్య పుస్తకాలను అందించాలని నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యా మిత్ర పథకంలో విద్యార్థులకు పుస్తకాల సామాగ్రిని, తల్లికి వందనం పథకం కింద నగదు అందజేసిన ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే ఉద్దేశంతో.. విద్యార్థులకు విలువల విద్య పుస్తకాలను అందించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో 6 వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు విలువల విద్య పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించనుంది. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సలహాదారుగా నియమించిన విషయం



తెలిసిందే. ఈయన సూచనలతో రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్.సి.ఈ.ఆర్.టీ) ఈ విలువల విద్య పుస్తకాలను రూపొందించింది. ఒక్కో తరగతికి ఒక్కో పేరుతో ఈ విలువల విద్య పుస్తకాలను అందించనున్నారు. 6 వ తరగతి చదివే విద్యార్థులకు 'తోరణాలు' పేరుతో 7 వ తరగతి విద్యార్థులకు 'మనోవికాసం' పేరిట, 8వ, 9వ తరగతు విద్యార్థులకు 'సూక్తి బోధ' పేరుతోను అలాగే పదో తరగతి విద్యార్థులకు 'అమృతధార' పేరుతో ఈ విలువల విద్య పుస్తకాలను అందించనున్నారు. 39 పేజీల వరకు ఉండే ఈ విలువల విద్య పుస్తకాల్లో అధికారులు క్యూఆర్ కోడ్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఆయా పాఠ్యాంశాల వీడియోలను చూడొచ్చు. ఆరోతరగతి పుస్తకంలో సాయం చేద్దాం, యోగ్యతకే అధికారం, సాటిలేని మేటి, నడత, గుణము, చిన్ననాటి పాఠాల తీసుకొచ్చారు. ఏడో తరగతి పుస్తకంలో నిషిద్ధం, దృష్టికోణం, సుజనుడు, కుటుంబ విలువలు, దివ్యాంగులకు చేయూత, దృఢచిత్తం పాఠాలను పెట్టారు. ఎనిమిదో తరగతి పుస్తకంలో ఓర్పుతో విజయం, అందమైన అలవాటు, సాయానికి సిద్ధం, శిక్షణ, దుర్గుణాలు, గౌరవం పాఠాలు తీసుకొచ్చారు. తొమ్మిది తరగతి పుస్తకంలో కోపం – శాంతం, వాగ్భూషణం, సార్థకత, నాయకత్వం, అభివృద్ధి పథం, తస్మాత్ జాగ్రత్త పాఠాలు ఉన్నాయి. పదోతరగతి పుస్తకంలో విద్య విలువ, సజ్జన సహవాసం, కీర్తి శరీరం, సహజ గుణాలు, నింద చెందకు, మాట తూలకు అనే పాఠ్యాంశాలు ఉన్నాయి. అలాగే ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు, ప్రముఖ చిత్రకారులు బాపు గురించి ఈ పుస్తకాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరోవైపు విలువల విద్య పుస్తకాలతో పాటుగా 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకూ రాజ్యాంగం, లింగ సమానత్వంపైనా పలు అంశాలతో పుస్తకాలను అందిస్తారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటుగా నిర్దేశించిన విధులు తదితర అంశాలను రాజ్యాంగం పుస్తకంలో వివరించనున్నారు. అలాగే వ్యవసాయ సంబంధిత పనుల్లో మహిళల భాగస్వామ్యం, ఇంటి పనుల్లో మహిళలకు పురుషులు కూడా సహాయం చేయాలనే వివరాలను లింగ సమానత్వం పుస్తకంలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించనున్నారు. బాల్య వివాహాలు, వాటి వలన కలిగే అనర్థాలు వంటి అంశాలపైనా ఈ పుస్తకాల్లో విద్యార్థులకు వివరించనున్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పాట్లుపై అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఈ నెల 21న (శనివారం) జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గల సచివాలయానికి 9 వెన్యూలు ఏర్పాటుచేసి అన్ని గ్రామాలలో దాదాపు 750 వెన్యూలు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు సంబంధించిన ఎండిఓ లు, ఎమ్మార్వోలు, ఎంఈఓ లు, ఎంఎస్ ఓ లు, ఏపీవోలు, వెలుగు ఏపీ ఎం లు అన్ని విభాగాల అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూప్రజల అందరికీ ఆరోగ్యం కోసం యోగా అని.. ప్రతిరోజూ అందరూ చేయాలని పిలుపిచ్చారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా యోగ దినోత్సవంలో అందరూ పాల్గొనాల



ని అన్నారు. పార్టీలను పక్కన పెట్టి.. అందరూ పాల్గొనాలని.. శవ రాజకీయాలు చేయవద్దని.. ప్రతిపక్షాలను కోరుతూ యోగా అందరూ చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్ కుమార్, కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి




**కాకినాడ జిల్లా , విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గూర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు, విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు, సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు డయేరియా సోకినట్లు అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెళ్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు . క్లబ్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్ లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడివేడిగా తినాలని, తలనొప్పి, జ్వరం, సాధారణ నొప్పులు మరియు నొప్పులు మరియు అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని. పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డి సి టి అలై కిరణ్ కుమార్ , డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సి హెచ్ గణేష్ పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం

### కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక ,మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా



పాడ పిడి ఏ .చైత్రవర్షిణి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. ఈ రోజు యోగ జరగడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ప్రియం వద రూరల్ ఎంపీడీవో , ఆయుష్ శాఖ అధికారులు , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 21న జిల్లా అంతటా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన తో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాలు, మున్సిపాలిటీలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశంలో నిర్ణయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, జిల్లాలో ఏర్పాట్లు, యోగా ట్రైనర్స్ కు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ల పంపిణీ, ఫేజ్-3 యోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా దేశ ప్రధాని పాల్గొంటున్నారన్నారు. జిల్లాలో




ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ పట్టణం నూకలమ్మ గుడి దగ్గర నుంచి మూడు లైట్లు జంక్షన్, దేవాదాయశాఖ కార్యాలయం వరకు 3 వేల మందితో నిర్వహించడం జరుగుతుందని అందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా 21న జిల్లా అంతటా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాపంగా వార్డు/ గ్రామ సచివాలయాలు పరిధిలో గుర్తించిన వేదికలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, సాధారణ ప్రజలను భాగస్వామ్యం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి సుమారు10.38 లక్షల మంది పేర్లను నమోదు చేసుకున్నారన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనర్లుకు, పాల్గొన్నావారికి సర్టిఫికెట్ అఫ్ ఎక్సలెన్స్, పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి మిగిలిన చివరి రెండు రోజులు సంబంధిత అధికారులు అందరు అప్రమత్తమత్తతో వ్యవహారించి విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, ఆయుష్ వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

శుక్రవారం 20 జూన్ 2025
www.viswamvoice.com






# కార్మిక హక్కులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమే

## కార్మికులందరికి 26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వళ్ళు రాజబాబు మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీలో పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, 139 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 10 గంటల పనివిధానం అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరం 12 లక్షల 50వేల మంది కార్మికుల




ఉద్యోగాలు పోయి నిరుద్యోగం రాష్ట్రంలో తాండవిస్తుందని హెచ్చరించారు. ఇందుకు వ్యతిరేకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులందరూ కార్మికులతో కలిసి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దపడాలని పిలుపునిచ్చారు. మహిళలకు పగటిపూటే రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం, శ్రామిక మహిళలను రాత్రి వేళల్లో పనిచేయించడాన్నీ మనుకోవాలన్నారు. అనేక శాస్త్రీయ పరిశోధనలు అధిక పనిగంటలు కార్మికుల పాలిట యమపాశాలని ఘోషిస్తున్నా చంద్రబాబు చెవికి ఎక్కడంలేదని, పారిశ్రామిక మిత్రుల ప్రయోజనాలే కూటమి పెద్దలకు ముఖ్యమని విమర్శించారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించలేదని, తక్షణం సలహా మండలిని నియమించి ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని 26 వేలు నిర్ణయించి రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు నిలుపుదల చేయకపోతే కార్మిక ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి నేతలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టీ.రాజా, అజయ్ కుమార్, నక్కా గంగాధర్, నాగేశ్వరరావు, ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్ రఘువులు, గోపాలకృష్ణ, రాము, ఏఐటీయూసీ నాయకులు రామయ్య, బంగారు రాజేష్, సత్యనారాయణ, సత్యనారాయణ, ఎఐసీసీటీయూ నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, ఐఎన్టీయుసి నాయకులు బషీర్, వి.సాయి, వి.రమణ, సుదీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిజి హెచ్ (ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి) ప్రాంగణంలో భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆర్.ఎమ్.సి. (రంగారాయ మెడికల్ కాలేజ్) పెథాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాజ్యలక్ష్మి నేతృత్వంలో, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు, నర్సులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందితో కూడిన బృందం నగరంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలలో సికిల్ సెల్ వ్యాధి పట్ల అవగాహన పెంచే నినాదాలతో ముందుకెళ్లారు. అలాగే, ఆసుపత్రిలో రోగుల కోసం ప్రత్యేక అవగాహన నిర్వహించారు.

**సికిల్ సెల్ వ్యాధి విశిష్టత మరియు తీవ్రత...**

సికిల్ సెల్ అనేది జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధి. ఇందులో రక్తహీనత (అనీమియా), తీవ్రమైన నొప్పులు, అవయవాల పనితీరు ప్రభావితమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చిన్ననాటి నుంచి దీని లక్షణాలు కనిపించవచ్చుని సమయానికి గుర్తించి, క్రమంగా చికిత్స అందితే అనేక సమస్యల నుంచి తప్పించుకోవచ్చున్నారు. డాక్టర్ ఎస్. లావణ్య కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సికిల్ సెల్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధలు ఎదురవుతాయన్నారు. రక్త పరీక్షలు, స్క్రీనింగ్ టెస్ట్ లు ద్వారా తొందరగా గుర్తించి, సరైన చికిత్సతో బాధితులకు ఆరోగ్యవంతమైన జీవితం అందించవచ్చున్నారు. ఇందుకు అనుగుణంగా జిజి హెచ్ లో అన్ని రకాల రక్తపరీక్షలు




అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2047 నాటికి దేశాన్ని సికిల్ సెల్ ఫ్రీ ఇండియాగా మార్చడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా వెల్లడించారు.

రంగరాయ మెడికల్ కళాశాల పెథా లాజీ విభాగాది పతి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ – సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం వల్ల చికిత్స ఆలస్యమవుతోందని, దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలంటే సామూహిక అవగాహన కార్యక్రమాలే మార్గం" అన్నారు. ఇంటిగ్రేటెడ్ కంప్రెహెన్సివ్ హీమోగ్లోబినోపతి సర్వీసెస్ ద్వారా జిజిలో మూడు రకాల రక్త పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. డిప్యూటీ సూపరింటేండెంట్, ఆర్థో పెడిక్ విభాగా ది పతి డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలలో ఆరోగ్యంపై చైతన్యం పెరగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తన కుటుంబంలో, సమాజంలో సికిల్ సెల్ వ్యాధిపై ఓ నాలుగు మాటలు చెప్పగలిగితే, దీని నివారణ దిశగా గొప్ప ముందడుగు అవుతుందన్నారు అవగాహన పెరిగి, ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే %-% ఒక ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ఇది దోహదం చేస్తుందన్నదని తెలిపారు. సాధారణ పరిస్థితిలో మేనరికం, దగ్గర సంబందాల నేపథ్యంలో జరిగే వివాహాలు కారణం గా పుట్టబోయే సంతానంలో ఈ వ్యాధి సంక్రమణ జరుగుతుందని దాని ద్వారా కీళ్ళ, ఎముకలు రుగ్మతల భారీన పడుతున్నారని తెలిపారు.

గైనిక్ హెచ్ వో డి అనురాగ మయి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే పరీక్షలు నిర్వహించడం., అవగాహన కల్పన –ప్రజల్లో వ్యాధి మీద సమాచారాన్ని పెంచడం.,జెనెటిక్ కౌన్సెలింగ్ – వంశపారంపర్యంగా వ్యాపించే వ్యాధుల గురించి వివరణ ఇచ్చి, వివాహాల సమయంలో జాగ్రత్తలు చెప్పడం.,అవసరమైన మందులు, బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సౌకర్యాలు ఇవ్వడం. నవజాత శిశువుల స్క్రీనింగ్ %-% చిన్నప్పుడే గుర్తించి, త్వరితంగా చికిత్స మొదలుపెట్టడం ద్వారా నేడు సికిల్ సెల్ వ్యాధి నివారణ సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, పెడియా ట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాన్ విల్ సన్, పెథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్యూలా, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ రాజేశ్వరి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శారద,డాక్టర్ శ్రీహరి బాబు, ఐసి హెచ్ ఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కుశ రాజు, నర్సింగ్ గ్రేడ్–1 సూపరింటేండెంట్ ఎన్. సంధ్యారాణి, జిజి హెచ్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆశా దేవీ, ఫ్యాకల్టీ గంగా భవాని తదితరులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

# ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!

మీరు ఐటీ ఉద్యోగులా?. అయితే మీ నెత్తిన మరో గుదిబండ పడబోతోంది!. త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు పడబోతోంది. ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటూ దక్కన్ హెరాల్డ్ ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ప్రస్తుతం కర్నాటకలో సెక్షన్7,కర్ణాటక షాప్స్, కమిర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1961 ప్రకారం.. 9 పని గంటలు కొనసాగుతున్నాయి. పండగలు, పబ్బాలు వంటి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కనీసం సంవత్సరంలో ఏదైనా మూడు నెలల్లో ఉద్యోగులతో అదనంగా 10 గంటలు పనిచేయించుకోవచ్చు. ఈ పనిగంటలు 50 గంటలు మించకూడదు. కానీ కర్ణాటక ప్రభుత్వం తాజాగా కొత్త పనిగంటల ప్రతిపాదనలు తెరపైకి తెరపైకి తెచ్చినట్లు దక్కన్ హెరాల్డ్ హైలెట్ చేసింది. ఉద్యోగులు ఇకపై 10 పని గంటలు, అదనంగా 12 గంటలు పనిచేయించుకుంటే ఎలా ఉంటుందా? అనే దిశగా ప్రభుత్వం కార్మికశాఖ, ఐటీ రంగ నిపుణులతో చర్చలు జరుపుతోంది. ఫలితంగా ప్రత్యేక సందర్భాలలో అదనంగా చేసే పనిగంటలు 50 నుంచి ఏకంగా 140 గంటలు చేరుకోనున్నాయి.

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పనిగంటల్ని పెంచి ఉద్యోగుల హక్కుల కాలరాజేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నాయి. పనిగంటలు పెంచడం వల్ల ఉద్యోగులు తమ హక్కులపై ప్రతికూల ప్రభావంతో పాటు పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్‌కు విఘాతం కలుగుతోందని అంటున్నారు. కర్ణాటకతో పాటు ఏపీలో కూటమి ప్రభుత్వంపై సైతం పనిగంటల్ని పెంచే ప్రతిపాదనలు తెరపైకి తెచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేయడంతో పాటు ఇన్వెస్టర్లను ఆకట్టుకునేలా తొమ్మిది పనిగంటల్ని పది పనిగంటలు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఉద్యోగులకు, సంస్థలకు లబ్ధి చేకూరేలా కార్మిక చట్టాల్ని మార్చే యోచనలో ఉందని డక్కెన్ హెరాల్డ్ తన కథనంలో



ప్రస్తావించింది. అంతేకాదు పనిగంటలు పెంచి పనిచేసే ప్రాంతాల్లో రాత్రి వేళ పనిదినాల్లో మహిళలకు వెసులు బాటు కల్పించడంతో పాటు రవాణ, భద్రత, సెక్యూరిటీ, లైటింగ్ మెరుగుపరుచుకునే దిశగా చర్యలు తీసుకోనుందని వెల్లడించింది. పని గంటలను పొడిగించాలనే ప్రభుత్వ ప్రణాళికను కర్ణాటకలోని అనేక కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. బుధవారం, రాష్ట్ర కార్మిక శాఖ పరిశ్రమ, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని నిర్వహించి చట్టానికి సాధ్యమయ్యే సవరణపై చర్చించింది. కర్ణాటక రాష్ట్ర ఐటీ/ఐటీఈఎస్ ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) సమావేశంలో పాల్గొని ఈ ఆలోచనను స్పష్టంగా వ్యతిరేకించింది. కేఐటీయూ ఈ ప్రతిపాదనను బానిసత్వంగా అభివర్ణించింది. కార్మికుల ఆరోగ్యం, పని-జీవిత సమతుల్యత, ఉద్యోగ భద్రతకు హాని కలిగిస్తుందని పేర్కొంది. పనిగంటల విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనల్ని టెక్నాలజీ రంగ ఉద్యోగులు వ్యతిరేకించాలని, వారికి అండగా నిలవాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది. పనిగంటలు పెరిగితే భారీ ఎత్తున ఉద్యోగుల తొలగింపులు.. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. "ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు.

## ఇజ్రాయెల్ నుంచి భారత పౌరుల తరలింపు కోసం.. ఆపరేషన్ సింధు

**న్యూఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరాన్ నుంచి విద్యార్థులు, పౌరులను సురక్షితంగా భారత్ తరలించింది. అలాగే 'ఆపరేషన్ సింధు' కింద ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలించేందుకు భారత్ సిద్ధమైంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ఈ విషయాన్ని గురువారం ప్రకటించింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు స్వదేశానికి తిరిగి రావాలనుకుంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సహాయం అందిస్తుందని తెలిపింది. కాగా, ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## పుస్తక పఠనంతో మానసిక ఆనందం

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** పుస్తక పఠనంతో మానసిక ఆనందం, విజ్ఞానం, వివేకం సొంతమవుతాయని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పఠన దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రపంచ వీక్షణానికి తొలి మెట్టు పుస్తకమన్నారు. పుస్తక పఠనం లేకపోతే ఈ సమాజం కాలం లేని కాగితం లేని మేధస్సు లేని విధంగా నిర్జీవ సమాజంగా సాగుతుందన్నారు. సమాజం పునర్జీవం పొందాలంటే పుస్తకాలను చదవాల్సిందేనని అన్నారు. మానవ విలువలు పెంపొందడానికి పుస్తకాల ప్రేరణ అని అన్నారు. నిన్నటి చరిత్ర నుంచి రేపటి చరిత్రకు పుస్తకాలు ఊపిరి అని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు, యస్. శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంశపారంపర్యంగా సికిల్ సెల్ వ్యాధి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లిదండ్రుల నుంచి సంక్రమించే వ్యాధి సికిల్ సెల్ అని ఇది ఎర్ర రక్త కణాలలో ఆక్సిజన్ సమతుల్యతను నశింప చేస్తుందని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సికిల్ సెల్ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎర్ర రక్త కణాలలో క్రమబద్ధతలేని స్థితిని సికిల్ సెల్ వ్యాధి అంటారని ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 100 మిలియన్ల ప్రజలను అలాగే మూడు లక్షల మంది చిన్నపిల్లలను వేధిస్తుందని అన్నారు. వీళ్లకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. వివాహం చేసుకున్న దంపతులకు ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టిన పిల్లలకు వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. సాధారణ రక్తనాళాల జీవితకాలం 120 రోజులు అయితే ఈ వ్యాధిగ్రస్తులకు రక్త కణాలు జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమేనన్నారు. ఈ వ్యాధికి మందులు లేవన్నారు. దీర్ఘకాలం కామెర్లు ఉండటం, రక్తహీనతతో శరీరం పాలిపోయి ఉండడం, కాళ్లు చేతులు వేళ్ళు వాచి వంపు తిరిగి ఉండడం వ్యాధి లక్షణాలని అన్నారు. వ్యాధిగ్రస్తులు రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడే పోషక పదార్థాలను తీసుకోవాలన్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు రోజువారి ఆహారంలో తప్పకుండా తీసుకోవాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణరాజు, జీ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పవన్ కృషితో పల్లెల్లో ప్రగతి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** అభివృద్ధి పనులు లేక వెలవెల బోయిన పల్లె సీమలకు ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో పల్లెలకు మళ్ళీ కళ వచ్చింది అని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామ పాలనను గాడిలో పెట్టేందుకు మంత్రి పవన్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మూడు నెలల్లో రూ. 4,500 కోట్లతో 30 వేల పనులను పంచాయతీలలో పూర్తి చేశారని అన్నారు. గిరిజన గ్రామాలలో గత ఏడాది 246.16 కోట్లతో రహదారులు నిర్మించగా ఈ ఏడాది రూ.1,077 కోట్లతో రోడ్లను నిర్మించనున్నారని అన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లో గతంలో 26వ స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని రెండో స్థానానికి తీసుకువచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే తన శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తూ కొన్ని లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అందుకునేలా సమగ్ర విధానాలను ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అడబాల తెలిపారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తాటికాయల వీరబాబు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు, ఎస్. శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాభివృద్ధిపై నిరుద్యోగులకుశిక్షణ తరగతులు

**వికాస పిడి లచ్చారావు**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** వికాస ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుండి డి.డి.యు.జి.కె.వై సెంటర్ వాకలపూడి, కాకినాడ నందు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు వికాసా పిడి లచ్చారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణకు ఎస్.ఎస్.సి. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ, డిప్లొమో ఉత్తీర్ణులైన 18 నుండి 30సం?లలోపు పురుష అభ్యర్థులు అర్హులు, వీరికి వృత్తి నైపుణ్యం పై టు వీలర్ టెక్నీషియన్, వేర్ హౌస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు 3 నెలలు ఈ శిక్షణా సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫారమ్, స్టడీమెటీరియల్ అందించబడును అంతేకాక పై కోర్సులతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్ కోర్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్పై శిక్షణ ఇవ్వడమే కాకుండా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం కల్పించడంతోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. . ఆసక్తి గల అభ్యర్థులు ఈ 24 తేదీలోపు 8328483297, 8978475164 సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను అంతేకాక మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఎవరికి ఎటువంటి రూపాయి చెల్లించవలసిన పనిలేదని డైరెక్టుగా వికాస కార్యాలయానికి వచ్చి తమ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు తెలియజేశారు.



విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్





## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత

యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.






## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com